తెలంగాణకు హరితహారం

నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 4-8-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-201 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :26 సంచిక: 2 పేజీలు: 4 వెల: రూ.1/-

దేశవ్యాప్తంగా రాజకీయ నేతల్లో కరోనా కల్లోలం

తెలంగాణలో మరో ఇద్దరు ఎమ్మెల్యేలకు కరోనా
రామగుండం పటాన్‌చెరు ఎమ్మెల్యేలకు పాజిటివ్
ఎపి డిప్యూటి స్పీకర్ కోన రఘుపతికి కూడా కరోనా
కారోనా సోకిందన్న కార్తీ చిదంబరం
ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన అమితాబ్

న్యూఢిల్లీ,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): దేశవ్యాప్తంగా కరోనా కలకలం రేపుతోంది. ప్రధానంగా రాజకీయ నేతలు కరోనా బారిన పడుతున్నారు. అనేకమంది ప్రముఖ నేతలకు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఇప్పటికే పలువురు ప్రముఖులు కరోనాతో మృతి చెందారు. బిగ్‌బి అమితాబ్ కోలుకుని నెగెటివ్‌లోకి రావడంతో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. తెలంగాణలో కరోనా విజృంభిస్తోంది. పలువురు ప్రజాప్రతినిధులు సైతం కరోనా బారిన పడుతున్నారు. తెలంగాణలో మరో ఇద్దరు ఎమ్మెల్యేలకు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ప్రస్తుతం ఆయన హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ పైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సింగరేణి వనమహత్సోవంలో పాల్గొన్న ఎమ్మెల్యే, మేయర్‌కు కరోనా లక్షణాలు బయటపడ్డాయి. గత వారం రోజులుగా మేయర్ హోం ఐసోలేషన్‌లో ఉంటున్నారు. అలాగే పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ఎమ్మెల్యేతో పాటు ఆయన తల్లి, తమ్ముడు, పీఏ, గన్‌మెన్‌లకు కూడా కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ప్రస్తుతం అపోలో హాస్పిటల్‌లో మహిపాల్‌రెడ్డి చికిత్స పొందుతున్నారు. ఇకపోతే ఏపీలో కరోనా మహమ్మారి విరుచుకు పడుతోంది. ఇప్పటికే వేలల్లో రోజూ కేసులు నమోదవుతున్నాయి. ఏపీలో కూడా ప్రజా ప్రతినిధులు కరోనా బారిన పడుతున్నారు. ఉప

ముఖ్యమంత్రి అంజద్ బాషా సహా దాదాపు పదిమంది ఎమ్మెల్యేలు కరోనా బారిన పడ్డారు. అందులలో చాలా మంది కోలుకున్నారు కూడా. తాజాగా ఏపీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతికి కరోనా పాజిటివ్ అని నిర్ధారణ అయింది. ఆయనతో పాటు ఆయన భార్యకు కూడా కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ప్రకటించారు. కొద్దిగా జ్వరంగా ఉండటంతో కోవిడ్ పరీక్షలు చేయించుకోగా దంపతులకు పాజిటివ్ అని తేలినట్లు వీడియో సందేశంలో ఆయన తెలిపారు. ప్రస్తుతం తామిద్దరం హోం క్వారంటైన్‌లో ఉంటున్నట్లు కోన తెలిపారు. ఇప్పటికే మాజీమంత్రి మాణిక్యాల రావు మృతి చెందారు. ఇకపోతే దేశవ్యాప్తంగా కరోనా వైరస్ పంజా విసురుతోంది. రోజురోజుకు కేసుల సంఖ్య పెరుగుతోంది. కరోనా మహమ్మారి సామాన్య ప్రజలతోపాటు సినీ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులను వదలడం లేదు. ఇప్పటికే పలు ఎమ్మెల్యేలు, మంత్రులు కరోనా బారినపడ్డారు. తాజాగా కాంగ్రెస్ మాజీ మంత్రి చిదంబరం కుమారుడు, శివగంగ ఎంపీ కార్తీ చిదంబరం కరోనా బారిన పడినట్లు సోమవారం తెలిపారు. 'నాకు కరోనా వైరస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. వైరస్‌కు సంబంధించిన సాధారణ లక్షణాలు ఉన్నాయి. వైద్యుల సూచనల మేరకు హోం క్వారంటైన్‌లో ఉన్నాను. ఇటీవల నాతో సన్నిహితంగా ఉన్నవారంతా వైద్యులు ఇచ్చే కరోనా సూచనలు పాటించాలని కోరుతున్నానని ట్విటర్‌లో పేర్కొన్నారు. ఇక కర్ణాటక ముఖ్యమంత్రి బీఎస్ యెడియూరప్పకు ఆదివారం కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ కాగా చికిత్స కోసం బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. తాజాగా యెడ్యూరప్ప కుమార్తెకు సైతం కరోనా సోకినట్లు తేలింది. దీంతో ఆమెను చికిత్స కోసం బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రిలో చేర్పించారు. కాగా సీఎం యెడియూరప్ప సైతం అదే హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ముఖ్యమంత్రి ఆరోగ్యం నిలకడగా ఉందని, ప్రత్యేక వైద్య బృందం ఎప్పటికప్పుడు ఆయన పరిస్థితిని పర్యవేక్షిస్తోందని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఇక తనకు కరోనా సోకినట్లు ట్విటర్ వేదికగా వెల్లడించిన 77 ఏళ్ల సీఎం యెడియూరప్ప.. ఇటీవల తనను కలిసినవారు కోవిడ్ పరీక్షలు చేయించుకోవాలని, హోం ఐసోలేషన్‌లో ఉండాలని సూచించారు. కర్ణాటక మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నేత ఇవాన్ డిసౌజా, ఆయన భార్యకు శనివారం కరోనా సోకిన విషయం తెలిసిందే. అదే విధంగా కాంగ్రెస్ నేత, మధ్యప్రదేశ్ ఎమ్మెల్యే పీసీ శర్మ కూడా ఇటీవల కరోనా బారినపడ్డారు. కాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, తమిళనాడు గవర్నర్ భన్వరీలాల్ పురోహిత్(80), ఉత్తరప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు స్వతంత్రదేవ్ సింగ్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కరోనా బారిన పడగా.. యూపీ సాంకేతిక విద్యా శాఖ మంత్రి కమల్‌రాణి (62) కోవిడ్‌తో మరణించిన విషయం విదితమే.కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షాకు కరోనా సోకింది. తనకు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయినట్లు అమిత్ షా ఆదివారం ట్వీట్ చేశారు. ప్రాథమిక లక్షణాలు ఉండడంతో అమిత్ షా కరోనా పరీక్ష చేయించుకున్నారు. ఆ పరీక్షలో కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో వెంటనే ప్రయివేట్ ఆసుపత్రిలో చేరారు. నాకు ప్రాథమిక లక్షణాలు ఉండడంతో టెస్ట్ చేయించు కున్నాను. కరోనా పాజిటివ్‌గా తేలింది. డాక్టర్ల సలహాతో ఆసుపత్రిలో చేరానని అమిత్ షా ట్వీట్ చేశారు. ఇప్పుడు తన ఆరోగ్యం నిలకడగా ఉందని, గత కొద్ది రోజులుగా తనను కలిసిన వారంతా స్వీయ నిర్బంధంలో ఉండాలని అమిత్ షా విజ్ఞప్తి చేశారు. కాగా కరోనా పాజిటివ్‌గా తేలడంతో 15 రోజుల క్రితం ముంబయిలోని నానావతి ఆసుపత్రిలో చేరిన అమితాబ్ బచ్చన్ కోలుకున్నారు. ఆయన డిశ్చార్జీ అయి ఇంటికి వెళ్లారు. అమిత్ షా త్వరగా కోలుకోవాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఢిల్లీ సీఎం కేజీవ్రాల్, బెంగాల్ సీఎం మమత, ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, గుజరాత్ సీఎం విజయ్ రూపానీ, హరియాణా సీఎం ఖట్టర్ ఆకాంక్షించారు.

రాఖీ శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు సోమవారం రక్షా బంధన్ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. దేశంలో అత్యంత ఆదరణ కలిగిన పండుగల్లో రక్షాబంధన్ ఒకటి. అన్నాచె÷-లల్లెళ్ల అనుంబంధానిక ప్రతీక ఈ రాఖీ పండుగ.

ఈ సందర్భంగా 'రక్షా బంధన్ పండుగ సందర్భంగా పౌరులందరికీ శుభాకాంక్షలు' అని ప్రధాన మంత్రి ట్వీట్ చేశారు. ఈ పండుగ సోదరులు, సోదరీమణులను కట్టిపడేసే ప్రేమ మరియు ఆప్యాయతలకు బలమైన సంబంధాలను పునరుద్ఘాటిస్తుందని వెంకయ్యనాయుడు అన్నారు.

రాఖీ రోజు చెల్లెలు కోరిక తీర్చిన నక్సల్

పోలీసులకు లొంగిపోయిన దళ కమాండర్

రాయ్‌పూర్,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): తన చెల్లెలి కోరిక మేరకు ఓ నక్సలైట్ రాఖీ పండగ రోజు పోలీసులకు లొంగిపోయాడు. ఈ ఘటన ఛత్తీస్‌గర్‌లో జరిగింది. దంతేవాడ జిల్లా పల్నార్ గ్రామానికి చెందిన మల్లా అనే యువకుడు.. 12 ఏళ్ల వయసున్నప్పుడు ఇంట్లోంచి పారిపోయి నక్సలైట్లలో చేరాడు. అతని వయసుతో పాటు.. అతని క్యాడర్ కూడా పెరుగుతూ వచ్చింది. ఇప్పుడు అతను భైరాంగర్ ఏరియా కమిటీకి కమాండర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. మల్లా నక్సలైట్లలో చేరిన 14 ఏళ్ల తర్వాత రాఖీ పండగ సందర్భంగా ఇంటికొచ్చాడు. ఇంటికొచ్చిన ఆ అన్నకు రాఖీ కట్టిన చెల్లి లింగే.. రాఖీ సందర్భంగా ఓ కోరిక కోరింది. అదేంటంటే.. అన్నను తిరిగి నక్సలైట్లలో కలవవద్దని కోరింది. దాంతో చెల్లి కోరిక మేరకు ఆ అన్న పోలీసులకు లొంగిపోయాడు. మల్లా పై రూ. 8 లక్షల రివార్డు ఉంది. ఇన్ని సంవత్సరాలు తన సోదరి లింగేను చూడటానికి మల్లా గ్రామానికి వచ్చాడు. రాఖీ కట్టిన లింగే.. పోలీసులకు లొంగిపోవాలని విజ్ఞప్తి చేసింది. దంతేవాడలో భద్రతా దళాల కాల్పుల్లో చాలామంది నక్సలైట్లు మరణించారు. దాంతో తన అన్నకు కూడా ప్రమాదముందని భావించిన లింగే భయపడింది. ప్రస్తుతం మల్లా 2016 నుంచి ప్లాటూన్ డిప్యూటీ కమాండర్ గా పనిచేస్తున్నాడు. దంతేవాడ పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) అభిషేక్ పల్లవ్ మాట్లాడుతూ.. 'మల్లా భైరామ్‌గర్ ప్రాంతానికి చెందిన ప్లాటూన్ కమాండర్. ఆ ప్రాంతంలో గత దశాబ్దంలో జరిగిన ప్రధాన ఎన్ కౌంటర్లలో మల్లా కీలక వ్యక్తి. అతని వల్ల ఎంతోమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. అతను దంతేవాడలో అమలులో ఉన్న లోన్ వర్రాటు పథకం కింద పోలీసులకు లొంగిపోయాడు. లొంగిపోయిన నక్సలైట్లకు పునరావాసం కల్పించడమే ఈ పథకం లక్ష్యం. మల్లా సోమవారం ఉదయమే అరెస్టు చేసినందున అతని గురించి ఇంకా ఖచ్చితమైన వివరాలు తెలియవు' అని ఎస్పీ తెలిపారు.

ప్రగతి భవన్‌లో నిరాడంబరంగా రాఖీ వేడుకలు

హైదరాబాద్, ఆగష్టు 3 : ప్రగతి భవన్‌లో రాఖీ వేడుకలు నిరాడంబరంగా జరిగాయి. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆయన సోదరీమణులు రాఖీలు కట్టారు. సీఎం కేసీఆర్‌కు తన సోదరీమణులు స్వీట్లు తినిపించారు. అనంతరం అక్కాచెల్లెళ్ల నుంచి కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ వేడుకల్లో సీఎం సోదరీమణులతోపాటు ఆయన సతీమణి శోభ కూడా పాల్గొన్నారు.

ఇక కేటీఆర్ కుమారుడు హిమాన్ష్‌కు సోదరి అలేఖ్య తన తల్లి శైలిమ సమక్షంలో రాఖీ కట్టింది. ఈ సందర్భంగా అన్న, చెల్లెలు ఒకరికొకరు స్వీటు తినిపించుకున్నారు. సోమవారం ఉదయం మంత్రి కేటీఆర్, ఎంపీ సంతోష్ కుమార్‌కు మాజీ ఎంపీ కవిత రాఖీలు కట్టారు. అనంతరం మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కేటీఆర్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

రక్షాబంధన్ సందర్భంగా ప్రగతిభవన్‌లో తన అన్న కెటిఆర్‌కు రాఖీ కట్టిన మాజీఎంపి కవిత

సోదరీసోదరుల అనుబంధానికి రాఖీ ప్రతీక

మన సంస్కృతీ సంప్రదాయాలల్లో దార్శనికత
శుభాకాంక్షలు తెలిపిన ఉపరాష్ట్రపతి వెంకయ్య

న్యూఢిల్లీ,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): అన్నాచెల్లెళ్లు...అక్కా తమ్ముళ్ల ఆత్మీయ బంధానికి ప్రతీకైన రక్షాబంధన్ కోసం తోడబుట్టువులు ఏడాదంతా ఎదురుచేసే పండగ ఇదని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. వారి మధ్య బంధాన్ని మరింత పరిపుష్టం చేసే ప్రత్యేకమైన పండగరోజు ఇది. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను, కుటుంబ విలువలను ప్రతిబింబించే పండుగగా రాఖీపౌర్ణమిని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అభివర్ణించారు. ప్రపంచమంతా గొప్పగా చెప్పుకునే భారతదేశ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ , విలువలు, ప్రాచీన జ్ఞానాన్ని ఒక తరం నుంచి మరో తరానికి అందించడంతో పాటు, కుటుంబ సభ్యులకు ఒక సామాజిక భద్రతను కలిగించే గొప్ప ఉత్సవం రాఖీపండగా ఆయన పేర్కొన్నారు. ప్రేమ , పరస్పర గౌరవం, త్యాగం, బాధ్యతలను కలగలుపుకుని జరుపుకునే పండుగ ఇదని అన్నారు. తరతరాలుగా ఈ కుటుంబ విలువలను కాపాడుకుంటూ సామాజిక ఆచారాలు, పండుగలు, జానపద కళలు,పురాణెతిహాసాలు, పవిత్ర మత గ్రంథాల ద్వారా ప్రోత్సహిస్తూ ఎప్పటికప్పుడు కొత్త తరానికి వీటిని అందించడం జరుగుతోంది. అమరకావ్యమైన రామాయం లో తన తండ్రి మాటను గౌరవిస్తూ రాజ్యాధికారాన్ని భరతుడికి అప్పగించి అరణ్యవాసానికి బయలు దేరడం, అటు భరతుడు ఆయన పాదుకలతో రాజ్యాన్ని నడిపించడం వంటివి భారతదేశంలోని కుటుంబ విలువలకు ఓ ఉదాహరణ మాత్రమేనని అన్నారు. సతీ అనసూయ, సీతాదేవికి కుటుంబ సభ్యులు, పెద్దలతో బాధ్యతగా మసలుకోవలసిన ప్రాముఖ్యతను వివరించడం రామాయణ మహాకావ్యంలోని మరో ముఖ్యమైన ఘట్టం. కుటుంబ సభ్యులందరూ ఒక చోటచేరి తమ ప్రేమాభి మానాలను, బంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు ఉత్సాహవంతంగా జరుపుకోవడమే మన పండుగల వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశం అని వెంకయ్య అన్నారు. తన వారితో తన ఆనందాన్ని, సంతోషాన్ని పంచుకోవడం కన్నా మరింత గొప్పది ఏముటుంది? భారత దేశంలో మానవ సంబంధాలకు , కుటుంబ విలువలకు గౌరవం ఇస్తూ జరుపుకునే పండగలు కోకొల్లలు. భార్యాభర్తల మధ్యబంధాన్నిమరింత బలోపేతం చేసే వట సావిత్రీ పౌర్ణమి, కఉత్తర భారతంలో నిర్వహించే కర్వాచౌత్ మొదలైనవి. తమ సంతానం శ్రేయస్సుకోసం తల్లులు చేసే అహోయ్‌పౌర్ణమి, మన అజ్ఞానతిమిరాలను తొలగించే గురువులను గౌరవించే గురుపౌర్ణమి, ఇలా ఎన్నో పండగలు బంధాలను మరింత పరిపుష్టం చేసేవేనని అన్నారు. రక్షాబంధన్ కూడా అలాంటిపం డగే. రక్ష అంటే సోదరులు, సోదరీమణుల బంధాన్నిపరిరక్షించేదని అర్థం. సోదరుల పై చెడు ప్రభావం పడకుండా రక్షను(రాఖీ) సోదరీమణులు సోదరుల చేతికి కడతారు. దీనికి ప్రతిగా సోదరికి ఎలాంటి ఆపద వచ్చినా కాపాడతానని సోదరుడు ప్రమాణం చేస్తాడు. అందుకే మన దగ్గర రాఖీ కడుతున్నప్పుడు నువ్వునాకు రక్ష నేను నీకు రక్ష. మనమిద్దరమూ కలిసి మనదేశానికి రక్ష అని పరస్పరం చెప్పుకుంటారు. అదీ రక్షాబంధనంలో ఉన్నగొప్పదనం అని వివరించారు.

సిరిసిల్లలో తరోజుకు వెయ్యి కరోనా పరీక్షలు

అవసరమైతే ఐసోలేషన్ కేంద్రాలుగా డబుల్ ఇళ్లు
జిల్లా ఆస్పత్రిలో కొవిడ్ ఐసీయూ, 40 పడకల ఆక్సిజన్ వార్డు
లాంఛనంగా ప్రారంభించిన మంత్రి కెటిఆర్

రాజన్న సిరిసిల్ల,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): సిరిసిల్ల జిల్లాలోనే రోజుకు వెయ్యి కరోనా పరీక్షలు చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చెప్పారు. కరోనా బాధితులందరికీ హోం ఐసోలేషన్ కిట్లు అందిస్తామన్నారు. బాధితుల సంఖ్య పెరిగితే డబుల్ బెడ్ రూం ఇండ్లను కూడా ఐసోలేషన్ కేంద్రాలుగా వాడుకోవాలని మంత్రి కేటీఆర్ సూచించారు. సోమవారం సిరిసిల్ల జిల్లాలో మంత్రి కెటిఆర్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా.. జిల్లా ఆస్పత్రిలో కొవిడ్ ఐసీయూ, 40 పడకల ఆక్సిజన్ వార్డుతో పాటు కొవిడ్ అంబులెన్స్‌లను కేటీఆర్ ప్రారంభించారు. పంచాయతీరాజ్ ఈఈ, డీఈఈ కార్యాలయ భవనాలకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. జిల్లా ఆస్పత్రికి సీఎస్ఆర్ పథకం కింద రూ. 2.28 కోట్ల నిధులు ఇస్తున్నామని తెలిపారు. సిరిసిల్ల జిల్లాలోనే రోజుకు వెయ్యి కరోనా పరీక్షలు చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. కరోనా బాధితులందరికీ హోం ఐసోలేషన్ కిట్లు అందిస్తామన్నారు. బాధితుల సంఖ్య పెరిగితే డబుల్ బెడ్ రూం ఇండ్లను కూడా ఐసోలేషన్ కేంద్రాలుగా వాడుకోవాలన్నారు. అవసరమైతే అదనపు సిబ్బందిని కూడా తీసుకుంటామని స్పష్టం చేశారు. కరోనా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కరోనాతో సహజీవనం తప్పదన్నారు. మాస్కులు ధరించి ప్రతి ఒక్కరూ భౌతిక దూరం పాటించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో 99 శాతం మంది రికవరీ అవుతున్నారు. వందకు వంద శాతం బాగుపడాలని కోరుకుంటున్నాం. ప్రభుత్వ పరంగా చేయాల్సిన కార్యక్రమాలన్నింటినీ చేస్తున్నామని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

అయోధ్య ఆలయానికి గతంలోనే పునాది పడింది

దివంగత రాజీవ్ గాంధీ ఎప్పుడో పూజ చేశారన్న డిగ్గీరాజా

న్యూఢిల్లీ,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): రామ మందిర నిర్మాణానానికి పునాది రాయి వేసింది మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీనేనని కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ అన్నారు.

సోమవారం ఆయన మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఈ సమాధానం ఇచ్చారు. అయోధ్యలో రామమందిర నిర్మాణానికి శంకుస్థాపన ఇది వరికే జరిగిందని కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ తెలిపారు. ఈ శంకుస్థాపనను రాజీవ్ గాంధీ చేశారని ఆయన చెప్పారు. అయోధ్యలో రామాలయం నిర్మాణం జరుగాలని రాజీవ్ గాంధీ కూడా కోరుకున్నారని మధ్యప్రదేశ్ మాజీ సీఎం కమల్‌నాథ్ ఇటీవల వ్యాఖ్యానించారు. దీని గురించి దిగ్విజయ్ సింగ్‌ను మీడియా సోమవారం ప్రశ్నించగా ఆయన ఈ మేరకు స్పందించారు. అయోధ్యలో రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన ఎప్పుడో జరిగిపోయిందని, రాజీవ్ గాంధీనే చేశారని చెప్పారు. అయోధ్యలోని భవ్య రామమందిర నిర్మాణానికి ఈ నెల 5న ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేయనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దిగ్విజయ్ సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ÷రామమందిర నిర్మాణం చేపట్టకుండా కాంగ్రెస్ తాత్సారం చేసిందని అధికార పార్టీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఇదే నేపథ్యంలో అయోధ్యను సందర్శించిన కాంగ్రెస్ సీనియర్ నేత కమల్‌నాథ్.. మందిర నిర్మాణం చేపట్టాలని రాజీవ్ గాంధీ కోరుకున్నారని అన్నారు. ఇదే విషయాన్ని దిగ్విజయ్ సింగ్‌ను విలేకర్లు ప్రశ్నించగా రాజీవ్ గాంధీ కోరుకోవడమే కాదు, మందిర నిర్మాణానికి తొలి పునాది రాయి వేసింది ఆయనే అని అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా రాఖీ వేడుకలు

రాజకీయనేతల రాఖీ సందడి
కెటిఆర్‌కు రాఖీ కట్టిన సోదరి కవిత,మంత్రి సత్యవతి
హరీష్ రావుకు మహిళా నేతల రాఖీ
రేవంత్‌కు రాఖీ కట్టిన సీతక్క

హైదరాబాద్,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదరీమణులు తమ సోదరుడికి అప్యాయంగా రాఖీ కడుతూ పండుగను జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి కేటీఆర్‌కు ఆయన సోదరి, మాజీ ఎంపీ కవిత రాఖీ కట్టారు. ప్రగతి భవన్‌కు వెళ్లిన వెళ్లిన కవిత తన సోదరుడు కేటీఆర్‌కు రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కు కూడా ఆమె రాఖీ కట్టారు.

అన్నా, చె÷-లలెళ్ళు, అక్కా, తమ్ముళ్ళ అనుబంధానికి ప్రతీక అయిన రక్షా బంధన్ పురస్కరించు కొని గిరిజన, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రగతి భవన్ లో ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, రాజ్య సభ సభ్యుడు, గ్రీన్ ఛాలెంజ్ రూపకర్త సంతోష్ కుమార్‌లకు రాఖీ కట్టి మిఠాయి తినిపించారు.రాష్ట్ర ప్రజలకు రక్షా బంధన్ శుభాకంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి సత్యవతి మాట్లాడుతూ.. మహిళలు అత్యంత ఇష్టంగా, ప్రేమతో తమ సోదరులకు రాఖీ కట్టి అనుబంధాన్ని మిఠాయిలతో తియ్యగా పంచుకునే గొప్ప పండగని తెలిపారు. మహిళా శాఖ మంత్రిగా రాష్ట్ర మహిళలకి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా కొండాపూర్ తన నివాసంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావుకు టీఆర్ఎస్ మహిళా విభాగం నేతలు రాఖీ కట్టి, స్వీటు తినిపించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ రక్షా బంధన్ పర్వదినం సోదర సోదరీమణులు ఆత్మీయ అనుబంధానికి ప్రతీక అన్నారు. వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సూచించారు. కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో స్వీయ రక్షణ చర్యలు పాటించాలని కోరారు. సోదరుడు నరసింహారెడ్డికి రాఖీ కట్టి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలంగాణ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అన్నా, చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అపురూప అనుబంధానికి ప్రతీక రక్షా బంధన్ అన్నారు. తనకు రక్షణగా ఉండాలని, ఆప్యాయతతో ప్రతి సోదరి తన సోదరుడికి రాఖీ కడుతుందని మంత్రి చెప్పారు. అందుకు ప్రతిగా సోదరి క్షేమం కోరుతూ అండగా ఉండటమే రక్ష బంధన్ అని పేర్కొన్నారు. అక్కా, చెల్లెళ్లు, రాఖీ పౌర్ణమిని అందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నాచెల్లెళ్ల, అక్కా-తమ్ముళ్ల అనుబంధానికి రక్షా బంధన్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ వేడుకతో బంధాలు మరింత దృఢంగా మారుతాయన్నారు. ప్రతి ఇంట్లోనూ పండుగ వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా రాష్ట్ర రోడ్లు-భవనాలు,గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నా చె÷-లలెల్లు-అక్కా తముళ్లు ఎంతో ప్రేమాను రాగాలతో జరుపుకునే పండుగ రాఖీ పౌర్ణమి అని తెలిపారు. కరోనా విస్తరిస్తున్న నేపథ్యంలో సోదర, సోదరీమణులందరు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ పండుగ జరుపుకోవాలని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కోరారు. రక్షాబంధన్ పండుగ సందర్భంగా సోమవారం ఉదయం కాంగ్రెస్ ఎంపీ రేవంత్ రెడ్డికి ఆ పార్టీ ఎమ్మెల్యే సీతక్క రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఆమెతో పాటు పలువురు మహిళా నేతలు కూడా రేవంత్‌కి రాఖీ కట్టారు. ఆయనకు స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో రేవంత్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

చరిత్రలో నేటినిజం

కం॥ సారస నేత్రునిగ దలతు....
తొరుగ గుడమల బాబు దివ్వసుగాత్రున
కొరకా జన్మంబును చును.
సూరిజనంబులు గొలుచు "కిశోరు కుమారున్"!!

(ఆగష్టు 4 కిశోర్ కుమార్ జయంతి..)

-రాధశ్రీ



సెల్: 9494481210

నేటినిజం
మంగళవారం 4-8-2020

రాష్ట్రాలపై జిఎస్టీ దెబ్బ !

కరోనా పుణ్యామా అని రాష్ట్రాల అర్థిక వనరులు దారుణంగా దెబ్బతిన్నాయి. ఆర్తిక నిల్వలు తగ్గిపోవడంతో రాష్ట్రాలు విలవిలలాడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో అదనపు నిధులిచ్చి, ఉదారంగా ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం ఇయ్యవలసిందే ఇవ్వలేనంటూ మొండిచేయి చూపిస్తే రాష్ట్రాల పరిస్థితి ఏమిటి? జిఎస్టీతో కొరడా దెబ్బలు కొడుతున్న కేంద్రానికి జనం బాధలు పట్టడం లేదు. భారత దేశంలో పేదమధ్య తరగతి ప్రజలే అధికమన్న సంగతిని గుర్తించడం లేదు. ఏ పన్ను విధించినా అది నేరుగా ప్రజలపైనే పడుతుందని, దానివల్ల ప్రజలు ఎంతగా ఇబ్బంది పడుతున్నారో గుర్తించకుండా కేవలం జిఎస్టీ పరమౌషధం అన్న విధంగా ప్రచారం చేస్తూ వచ్చారు. కరోనా విపత్తు నేపథ్యంలోనూ జిఎస్టీపై ఓ నిర్దిష్ట ఆలోచన చేయడం లేదు. జిఎస్టిని అమలులోకి తీసుకురావడానికి కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలను ఒత్తిడి చేసింది.ఒప్పందం అమలు లోకి వచ్చి, కేంద్రం ఆర్థిక వనరులను హస్తగతం చేసుకున్న తరువాత ఇప్పుడు అంత ఇవ్వలేమ నడం బాధ్యతారాహిత్యం తప్ప మరోటి కాదు. ప్రస్తుత దామాషా పద్ధతిలో జిఎస్టి పరిహారాన్ని రాష్ట్రాలకు చెల్లించలేమంటూ కేంద్రం చేతులెత్తేయడం దారుణం కాక మరోటి కాదు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శి అజరు భూషణ్ పాండే ఈ విషయాన్ని తెలియచేయడమంటే కేంద్ర ప్రభుత్వం దాదాపు ఒక నిర్ణయం తీసుకున్నట్టుగానే భావించాలి. రాష్ట్ర ప్రభుత్వాలకు ఏమాత్రం సమాచారం ఇవ్వ కుండా నేరుగా స్టాండింగ్ కమిటీకి ఈ విధంగా నివేదించడంలోనే కేంద్ర ప్రభుత్వ వైఖరిని అర్థం చేసుకో వచ్చు. జిఎస్టీ కౌన్సిల్ సమావేశాన్ని జరపకుండా, చర్చించకుండా పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి తన అభిప్రాయాన్ని చెప్పడమంటేనే కేంద్రం వ్యవహారశైలి ఎలా ఉండబోతోందో అర్థం చేసుకోవచ్చు. జూన్‌లో జరిగిన జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కరోనా కారణంగా నెలకొన్న పరిస్థితిని చర్చించి, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించేందుకు జులై నెలలో మరోసారి సమావేశమౌతామని చెప్పారు. అయితే, ఇప్పటివరకు కౌన్సిల్ సమావేశమే జరగలేదు. ఎప్పుడు జరుగుతుందన్న సంకేతాలు కూడా కేంద్రం నుండి లేవు.ఈ తరహా ఏకపక్ష విధానాలను రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిఘటించాలి. ఇప్పటికే కేరళ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. బిజెపి యేతర రాష్ట్రాలతో సమన్వయం చేసుకుని, కేంద్ర ప్రభుత్వ నిరంకుశ ధోరణులను తిప్పికొట్టాలి. అప్పుడే తమ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటం ఆయా రాష్ట్రాలకు సాధ్యం కాగలదు. కరోనా వ్యాప్తి కారణంగా ఆదాయం తగ్గింది కాబట్టి, ఒప్పందం చేసుకున్న విధంగా ఇవ్వలేమన్నది కేంద్ర ప్రభుత్వ వాదనగా ఉంది. కేంద్రమే అలా అంటే రాష్ట్రాల పరిస్థితి ఏంటన్నది ఇక్కడ ముఖ్యం. ఆదాయం కేవలం కేంద్రానికి మాత్రమే తగ్గలేదు. రాష్ట్రాలకు కూడా వివిధ మార్గాల్లో రావాల్సి ఉన్న మొత్తాలకు గండిపడిం ది. ఏ మాత్రం బాధ్యత లేకుండా ఒప్పందం ప్రకారం ఇవ్వవలసింది కూడా ఇవ్వలేననడమేమిటన్నది అర్థం కాని ప్రశ్న. నిజానికి ఈ కష్టకాలం లొఓ అదనపు నిధులు ఇవ్వాల్సింది పోయి అసలే ఇవ్వలేమనడం సరికాదు. పోనీ, అంతకుముందేమైనా జిఎస్‌టి బకాయిలను సజావుగా విడుదల చేసిన ఘనతేమైనా కేంద్రానికి ఉందా అంటే అదీ లేదు. 2017 జులైలో జిఎస్‌టి అమలులోకి వచ్చినప్పటి నుండి ఎప్పటి కప్పుడు అరకొర నిధులే కేంద్రం విడుదల చేసేది. 2019-20కి సంబంధించిన జిఎస్‌టి బకాయిలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నాలుగు నెలలు గడిచిన తరువాత రాష్ట్రాలకు అందాయి. అరకొరగా విడుదల చేయడాన్ని దీన్ని బట్టే జిఎస్‌టి పరిహారం చెల్లింపుల పక్రియ ఎలా జరుగుతోందో అర్థం చేసుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయం ప్రభావం పాత బకాయిలపై కూడా పడే అవకాశం ఉంది. అదే జరిగితే, రాష్ట్రాల పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారుతుంది.తెలుగు రాష్ట్రాలకు జిఎస్టీ బకాయిలు నిలిచిపోవడంతో పరిస్థితి ఘోరంగా తయార య్యింది. అతిపెద్ద ఆర్థిక సంస్కరణ అంటున్న ప్రధాని మోడీ దివంగత ప్రధాని పివి నరసింహారావు ఆర్థిక సంస్కరణలను మననం చేసుకుని ముందుకు సాగాల్సి ఉంది. ప్రధానిగా పివి చేపట్టిన సంస్కరణలు ప్రజలకు ఎలా చేరగలిగాయో ఆలోచన చేయాలి. ఇబ్బడి ముబ్బడిగా పన్నులు వసూలు చేసి ఓటుబ్యాంకు కోసం పథకాలు ప్రకటించి వాటికి ఖర్చు చేయడం మంచిది కాదు. పథకాలను పునరాలోచన చేయాలి. ఉపాధి హామీ వల్ల వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. వాటి కారణంగా గ్రామాల్లో ఆర్థిరక వ్యవస్థ చితికి పోయింది. పనిచేయకున్నా కూలి వస్తోందన్న ధీమాతో ఇతరత్రా కూలీలకు వెళ్లడం లేదు. విద్య,వైద్య రంగాలు, కమ్యూనికేషన్, రోడ్లు రవాణా రంగం అభివృద్ధి చేసి, ప్రజలు స్వయం సమృద్ధి సాగించేలా పాలన సాగాలి. రాష్ట్రాలు కూడా ప్రజాకర్షక పథకాలతో ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో కట్టిన డబ్బులు వృదా చేయకుండా చూడాలి. ఇలాంటి పథకాలపై కేంద్రం అజమాయి షీలో నియంత్రణ ఉండాలి. పండగలు, పబ్బాలు, కులాలు,మతాల పేరుతో డబ్బులను విచ్చలవిడిగా ఖర్చు చేయకుండా, కేవలం అభివృద్ధి పథకాలకు మాత్రమే ఖర్చు చేయగలగాలి. ప్రజల కోసం కాకుండా కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పెంచిన పన్నులు తగ్గించి మెహర్బానీ ప్రకటించినంత మాత్రాన ప్రజలకు మేలు జరగదని గుర్తించాలి. అనుమానాలు, అభ్యంతరాలు ఉన్నాయని విపక్షాలు గగ్గోలు పెడుతున్నా, వ్యాపారులు ఆందోళన చేస్తున్నా తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నచందంగా కేంద్ర సర్కార్ దూకుడుగా జిఓస్టీని అమలు చేసింది. అనేక అంశాలపై ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా అభ్యం తరాలు వ్యక్తం చేసినా అవి చెల్లబాటు కాలేదు. కేంద్రం తెస్తున్న జిఎస్‌టీకి తాము వ్యతిరేకం కాదని, దాని అమలుకు కేంద్రం వ్యవహరిస్తున్న తీరే తమను ఆందోళనకు గురిచేస్తోందని పలు రాష్ట్రాలు చెప్పినా ఫలితం లేకుండా పోయింది.కేవలం వ్యాపార ధోరణితో తీసుకున్న నిర్ణయం తప్ప పాలనా సంస్కరణ అనడానికి లేకుండా చేశారు. సంస్కరణలు ప్రజలకు మేలు చేయగలిగితేనే దాని ఫలితాలు దేశానికి ఉపయోగ పడుతాయి.

గృహనిర్మాణ రంగానికి గడ్డుకాలమే?

కరోనాతో ఆగిపోయిన నిర్మాణాలు

న్యూఢిల్లీ,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): కరోనా తీవ్రతతో పాటు, కేంద్రం ఆర్థిక విధానాల కారణంగా రియల్ రంగం కుదేలయ్యింది. దేశ వ్యాప్తంగా ఈ రంగాన్ని నమ్ముకుని జీవితాన్ని వెల్లదీస్తున్నా నిర్మాణరంగంలో తీరని సంక్షోభం నెలకొంది. కేంద్రం కంటితుడుపు చర్యల కారణంగా నిర్మాణరంగం మరింత సంక్షోభంలో పడే ప్రమాదం ఏర్పడింది. పేదలు, మధ్యతరగతి వారికి గృహనిర్మాణం భారం కానుందన్న ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. భవన నిర్మాణ రంగ కార్మికులపై తీరని భారం పడింది. ఇల్లు కొనుక్కోవాలన్న తపనలో ఉన్న వారికి మరింత భారం కానుంది. పన్ను చెల్లింపు విధానాన్ని మరింత సరళతరం చేయాలని, జీఎస్టీ నెట్‌వర్క్‌లో ఉన్న ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నా పట్టించుకోకుండా మండలి తనపెడ ధోరణిలోనే ముందుకు సాగడం కారణంగా విపరీత పరిణామాలు చోటుచేసుకోనున్నాయి. కరోనాతో పన్నుల వజదానంలో సరళీకరణ వస్తుందని భావించారు. పెట్రోలు, డీజిల్, సహజవాయువు, విమాన ఇంధనం, ముడి చమురును కూడా జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని కాంగ్రెస్ కోరుతోంది. ప్రజలు కూడా దీనినే అభిలషి స్తున్నారు. స్థిరాస్తి రంగాన్ని, పెట్రోలియం ఉత్పత్తులను, ఆల్కహాల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని ఎప్పటినుంచో కోరుతున్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రత్యేక విధానం ఉండాలని అభిప్రాయడుతున్నారు.అయితే గృహనిర్మాణంపై పన్నులు తగ్గించకపోవడం సరికాదు. దీనిపై తక్షణం పునరాలోచన చేయాలి. దీనిపై ఆదాయాన్ని ఆశిస్తే గృహనిర్మాణ రంగం కుదేలు కానుంది. ఇకపోతే చిన్న, మధ్య తరహా పరిశ్రమలపై భారం మోపకూడదని, అసంఘటిత రంగాన్ని తొక్కిపెట్టకూడదని పలువురు పేర్కొంటున్నారు. నిర్మాణరంగంతో పాటు, అనుబంధ రంగాల్లో 5శాతం పన్ను మాత్రమే ఉంటే సామాన్యులకు మేలుకలుగుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. కరోనా భయాందోళనలో చిక్కుకున్న మోదీ ప్రభుత్వానికి పన్ను తగ్గించడం మినహా మార్గం లేదని నిపుణులు వ్యాఖ్యానించారు.

భారత్ ఎయిర్ ఫైబర్"ను ప్రారంభించిన శ్రీ సంజయ్ ధోత్రే, రేడియో నెట్‌వర్క్ ఆధారంగా దేశంలోని ప్రతి మూలకూ టెలికాం సేవలు

హైదరాబాద్, ఆగష్టు 3:కేంద్ర మానవ వనరులు, ఎలక్ట్రానిక్స్, సమాచారం, ఐటీ శాఖ సహాయ మంత్రి శ్రీ సంజయ్ ధోత్రే, మహారాష్ట్రలోని 'అకోల'లో "భారత్ ఎయిర్ ఫైబర్" సేవలను ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ద్వారా, అకోలా, వశీం జిల్లాల ప్రజలు వైర్‌లెస్ ఇంటర్నెట్ సేవలు పొందవచ్చు.

'డిజిటల్ ఇండియా'లో భాగంగా, భారత్ ఎయిర్ ఫైబర్ సేవలను బీఎస్ఎన్ఎల్ తీసుకువచ్చింది. బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఉన్న ప్రాంతాల నుంచి 20 కి.మీ. పరిధిలో వైర్‌లెస్ ఇంటర్నెట్ అనుసంధానం జరగాలన్నది లక్ష్యం. 'టెలికాం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పార్ట్‌నర్స్' (టీఐపీలు) సాయంతో అతి తక్కువ ధరకే బీఎస్ఎన్ఎల్ సేవలు అందిస్తుండడం వల్ల, మారుమూల ప్రాంతాల్లోని ప్రజలు ప్రయోజనం పొందుతారు.

స్థానిక వ్యాపార భాగస్వాముల ద్వారా, భారత్ ఎయిర్ ఫైబర్ సేవలను బీఎస్ఎన్ఎల్ అందిస్తుండడం వల్ల అకోలా, వశీం జిల్లాల ప్రజలు వేగవంతమైన ఇంటర్నెట్ సేవలను త్వరగా పొందుతారు. మిగిలిన ఆపరేటర్లకు భిన్నంగా, అన్‌లిమిటెడ్ ఫ్రీ వాయిస్ కాలింగ్‌ను బీఎస్ఎన్ఎల్ అందిస్తోంది.

అకోలా, వశీం జిల్లాల ప్రజలకు అత్యాధునిక సాంకేతిక సేవలు అందించడంతోపాటు, టీఐపీలు మారేందుకు బీఎస్ఎన్ఎల్ అవకాశం కల్పిస్తోంది. దీనివల్ల వారు నెలకు లక్ష రూపాయల వరకు ఆదాయం పొంది స్వావలంబన సాధిస్తారు. 'ఆత్మనిర్భర్ భారత్'లో భాగమవుతారు.

మంచి ధరలో వేగవంతమైన ఇంటర్నెట్, వాయిస్ సేవలను 'భారత్ ఎయిర్ ఫైబర్' కనెక్షన్ అందిస్తుంది. 100 ఎంబీపీఎస్ వరకు వేగం ఉంటుంది. వైర్డ్, వైర్‌లెస్‌లో అనేక ఆకర్షణీయ పథకాలను బీఎస్ఎన్ఎల్ అందిస్తోంది. లాక్‌డౌన్ సమయంలో, నమ్మకమైన ఇంటర్నెట్ ప్రొవైడర్‌గా గుర్తింపు తెచ్చుకుంది. దీనివల్ల ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో వర్క్ ఫ్రమ్ హోం సాధ్యమైంది.

ల్యాండ్‌లైన్, బ్రాడ్‌బ్యాండ్, ఫైబర్ ఎఫ్‌టీటీహెచ్ సేవలను బీఎస్ఎన్ఎల్ విజయవంతంగా అంది. జులై నెలలో మహారాష్ట్రలో 15,000 ఎఫ్‌టీటీహెచ్ కనెక్షన్లను, దేశవ్యాప్తంగా 1,62,000 కనెక్షన్లను ఇచ్చింది. 'భారత్ ఎయిర్ ఫైబర్' సేవలను పొందాలని అకోలా, వశీం జిల్లాల ప్రజలకు సూచిస్తోంది.

ఒకరోజులో కోలుకున్నవారు అత్యధికంగా నమోదు

హైదరాబాద్, ఆగష్టు 3:భారత్ లో గత 24 గంటల్లో కోలుకున్నవారి సంఖ్య బాగా పెరిగి 51,000 దాటింది. 51,225 మందికి నయమై డిశ్చార్జ్ కావటంతో ఇప్పటివరకు కోలుకున్నవారి సంఖ్య 11,45,629 కి చేరింది. దీంతో కోలుకున్నవారి శాతం గరిష్ఠ స్థాయిలో65.44 శాతానికి చేరింది. అంటే, మరింత మంది కోవిడ్ బాధితులు కోలుకొని డిశ్చార్జ్ అవుతున్నారు.

కేంద్ర ప్రభుత్వంతోబాటు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు సమన్వయంతో చేస్తున్న కృషికి తోడు వైద్య సిబ్బంది సహా పోరాడుతున్న యోధుల నిస్వార్థ సేవల ఫలితంగా కోలుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతూ వస్తోంది

బాధితుల సంఖ్యకూ, కోలుకున్నవారికీ మధ్య తేడా బాగా పెరుగుతూ వస్తోంది. జూన్ 10 న మొట్టమొదటిసారిగా కోలుకున్నవారి సంఖ్య బాధితులకంటే 1,573 మంది ఎక్కువగా ఉన్నట్టు నమోదైంది. ప్రస్తుతం అది 5,77,899 కి చేరింది. ఇంకా బాధితులుగా ఉన్నవారు మాత్రమే భారం కాగా ప్రస్తుతం ఆ సంఖ్య 5,67,730 గా ఉంది. అంటే ఇది మొత్తం బాధితులలో 32.43%. వీరిలో ఎక్కువమంది ఆస్పత్రులలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతూ ఉండగా ఇంకొందరి ఇళ్ళలో ఐసొలేషన్ లొ ఉన్నారు.

నివారణకు తీసుకుంటున్న చర్యలు, అనుసరిస్తున్న వ్యూహం, దూకుడుగా పరీక్షలు జరపటం, ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించిన చికిత్సావిధానం పాటించటం ఫలితంగా కోలుకుంటున్నవారి శాతం క్రమంగా పెరుగుతూ వస్తోంది. అదే సమయంలో మరణాల రేటు బాగా తగ్గుతూ వచ్చింది. ప్రపంచంలో మరణాలు తక్కువగా నమోదైన దేశాలలో భారత్ ఒకటిగా నిలిచింది. ప్రపంచ సగటు కంటే తక్కువగా భారత్ లో 2.13% మరణాలు నమోదయ్యాయి.

బోసిపోయిన రక్షాబంధన్ వేడుకలు

హైదరాబాద్,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): రక్షాబంధన్ కార్యక్రమం భారతీయ సంప్రదాయానికి తార్కాణంగా నిలుస్తుంది. సోదరులకు సోదరీమణులు ఆప్యాయతతో కట్టే రాఖీ మన సంప్రదాయాలకు అద్దం పడుతోంది. అయితే కరోనా కారణవంగా ఈ యేడాది దీని కళ తప్పింది. ప్రేమానురాగాలకు ఇది తార్కాణంగా నిలిచే పండగ. సోదరులకు రక్ష కట్టి తమకు రక్షగా ఉండాలిన సోదరీమణులు కోరకుంటారు. రక్షకట్టి స్వీటు తినిపించడం మనకు ఆచారంగా వస్తోంది. సోదర, సోదరీమణుల అనుబంధానికి చిహ్నంగా రాఖీ పండగ అద్దం పడుతుంది. ఇక ఇదేరోజు జంధ్యాల పున్నమిగా కూడా భావిస్తున్నారు. ఉపనయనం చేసుకున్న వారు కొత్తగా యజ్ఞోపవీతాన్నా మార్చుకోవడం ఆచారంగా వస్తోంది. నూలుతో వడికిన జంధ్యాలను ఈ రోజు ధరించడం ప్రత్యేకత. ఈ పౌర్ణమినే రక్షా పౌర్ణమి, జంధ్యాల పున్నమి, రాఖీ పూర్ణిమ, నూలు పున్నమి, నారికేళ పున్నమిగా వ్యవహరిస్తారు. అయితే కరోనాతో ఒకరి ఇంటికి మరొకరు వెళ్లలేని దుస్థితి ఏర్పడింది.

దీంతో ఈ యేడు రక్షాబంధన్ కళతప్పింది. మార్కెట్లో రాఖీల కొనుగోలు సందడి కూడా లేకుండ ఆపోయింది. శ్రావణమాసంలో అనేక పర్వదినాలు వస్తుంటాయి. విష్ణుమూర్తి జన్మనక్షత్రం శ్రవణం. ఈ నక్షత్రం చంద్రునితో కూడిన మాసం కావడంతో శ్రావణమాసం అంటారు. ఈ మాసంలో వర్షాలు ఎక్కువగా కురుస్తాయి. ఆకాశం మబ్బులతో వెండికొండలను తలపిస్తుంటుంది. పూర్వకాలం వేద అధ్యయనం శ్రావణమాసంలోనే ప్రారంభమయ్యేది. విష్వత్‌పురాణంలో రక్షాబంధన్ గురించి వివరించారు. బలి చక్రవర్తిని విష్ణుమూర్తి దేవతల కోరిక మేరకు బంధిస్తాడు. అయితే ఈ బంధం అతనికి రక్షణగా నిలుస్తుందని వరమిచ్చినట్టు తెలుస్తోంది. పాల్కురికి సోమనాథుడు ఈ పౌర్ణమిని నూలి పున్నమిగా అభివర్ణించాడు. కర్ణాటకలో నారికేళ పున్నమిగా పండగ నిర్వహిస్తారు. శ్రావణ పూర్ణిమను భారతదేశమంతా స్థానిక సంప్రదాయాల నేపథ్యంలో వేడుకగా నిర్వహిస్తుంటారు. నార్లీ పండగ, నూలి పున్నమి

కరోనాతో కానరాని సందడి

ఇలా రకరకాల పేర్లతో పిలుస్తుంటారు. భారతావనిలో శ్రావణ పౌర్ణమిని పర్వదినంగా పాటించడం వేదకాలం నుంచీ ఉంది. వేదాధ్యయనం చేసేవారు ఉపాకర్మ అనే పేరుతో శ్రావణ పౌర్ణమి రోజున విశేష కార్యాలను నిర్వర్తిస్తుండే వారు. వారి నియమాలలో ఒకటైన యజ్ఞోపవీతధారణకు ఈ రోజున ప్రాధాన్యాన్ని ఇస్తుండేవారు. ఉపనయనం అనే విధి సంస్కారం దీనికి ఆధారంగా ఉండేది. యజ్ఞోపవీతాన్నే యజ్ఞ సూత్రం అని కూడా అంటారు. ఈ పౌర్ణమినాడు మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో్ర సముద్రతీర వాసులు సముద్రం దగ్గరకు వెళ్లి సముద్రుడిని పూజించి కొబ్బరికాయలను కొడతారు. అందుకే దాన్ని నార్లీ పౌర్ణమి అనిపిలుస్తారు. వేదకాలంలో ఇది సాక్షాత్తు విష్ణుశక్తి స్వరూపంగా ఉన్నట్లు తెలుస్తోంది. రక్షా బంధాన్ని ఇప్పట్లోలా సోదరి, సోదరుడికి కట్టడమనేది తొలిరోజుల్లో ఉండేది కాదు. భర్త చేతికి భార్య కట్టేది. శత్రు జయాన్ని కలిగిస్తాయన్న నమ్మకంతో ఆవాలు, అక్షతలను వేసి పొట్లం కట్టేవారు. ఆవాలు, అక్షితలను రక్షాద్రవ్యం అనేవారు. ఈ రక్షాద్రవ్యాలున్న పొట్లాన్ని ఒక పరిశుభ్రమైన వస్త్రంలో ఉంచి మూటకట్టేవారు. దాన్ని పీఠంపై ఉంచి పూజించిన తర్వాత దాన్ని పురోహితుడితో చేతికి కట్టించుకునేవారు. పూజ చేసిన ఆ పొట్లం విష్ణుశక్తికి ప్రతిరూపమని నమ్మకం. ఆరోజుల్లో రాక్షసులకు, దేవతలకు చాలాకాలం యుద్ధం జరిగింది. రోజురోజుకూ దేవతల శక్తి సన్నగిల్లడం చూసిన ఇంద్రుని భార్య శచీదేవి శ్రావణ పౌర్ణమి నాడు విధివిధానంగా రక్షను రూపొందించి విష్ణుశక్తి స్వరూపమైన ఆ రక్ష మహిమను, శ్రావణ పౌర్ణమి విశేషాలను వివరించి దాన్ని ఇంద్రుడి చేతికి కట్టింది. రాఖీల అమ్మకాలు, సోదరీమణుల సందడి, స్వీట్ షాపుల అమ్మకాలు బోసిపోయాయి. ఏటా ఎంతో సందడిగా కనిపించే షాపులు ఇప్పుడు కళావిహీనంగా మారయి.

గోల్డ్ స్కామ్‌పై ఎసిబి విచారణ జరగాలి

తిరువనంతపురం,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): బంగారం అక్రమ రవాణా కేసును ఏసీబీతో విచారణ జరిపించాలనికేరళ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత రమేశ్ చెన్నితాల డిమాండ్ చేశారు. అలాగే ఈ కేసులో సీఎం విజయన్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన సోమవారం తన నివాసంలో ఒక రోజు 'సత్యాగ్రహ' దీక్ష చేపట్టారు. దుబాయ్ నుంచి కేరళకు దౌత్యమార్గంలో బంగారాన్ని అక్రమంగా రవాణా చేసిన వ్యవహారం కేరళ ప్రభుత్వాన్ని కుదిపేస్తున్నది. ఈ కేసులో నిందితురాలైన స్వప్న సురేశ్‌తో సీఎం మాజీ ప్రధాన కార్యదర్శితోపాటు విజయన్‌కు సంబంధాలున్నాయని కేరళలోని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం పదవికి విజయన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. దీని కోసం బీజేపీ 18 రోజులపాటు సత్యాగ్రహ దీక్షలకు పిలుపునిచ్చింది. దీనికి ముందు కాంగ్రెస్ పార్టీ కూడా రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించింది. మరోవైపు గోల్డ్ స్మగ్లింగ్ కేసును దర్యాప్తు చేస్తున్న జాతీయ దర్యాప్తు సంస్థ ఇప్పటి వరకు పది మందిని అరెస్ట్ చేసింది. ఈ కేసులో ప్రధాన ఆరోపణలు ఉన్నాయని అందువల్ల సిఎం విజయన్ రాజీనామా చేయాలని చెన్నితాల డిమాండ్ చేశారు. ఈ కేసులో నిజానిజాలు బయటకు రావాల్సి ఉందన్నారు.

నిషేధాజ్ఞలు పొడిగించిన హైకోర్టు

బహిరంగ ప్రాంతాల్లో నిరసనలపై నిషేధాన్ని కేరళ హైకోర్టు పొడిగించింది. కరోనా నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జారీ

ఒకరోజు సత్యాగ్రహ దీక్షకు దిగిన రమేశ్ చెన్నితాల

చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రజా నిరసనలపై నిషేధాన్ని ఆగస్టు 31 వరకు పొడిగిస్తున్నట్లు సోమవారం తెలిపింది. తొలుత జూలై 31 వరకు నిషేధం విధిస్తూ గత నెల 15న కేరళ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. బంగారం స్మగ్లింగ్ వ్యవహారం కేరళ ప్రభుత్వాన్ని కుదిపేస్తున్న సంగతి తెలిసిందే. సీఎం విజయన్‌కు ఇందులో సంబంధమున్నదని ఆ రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలైన యూడీఎఫ్, బీజేపీ ఆరోపిస్తున్నాయి. తన పదవికి విజయన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో బహిరంగ ప్రాంతాల్లో నిరసనలు నిర్వహించడంపై ఉన్న నిషేధాన్ని కేరళ హైకోర్టు ఈ నెలాఖరు వరకు పొడిగించింది.

కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్, ఎంపి రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టిన ఎమ్మెల్యే సీతక్క

ప్రధాని మోడీకి పీవీ సింధు రాఖీ శుభాకాంక్షలు

న్యూ ఢిల్లీ, ఆగష్టు 3: భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు సోమవారం ప్రధాని నరేంద్రమోడీకి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపింది. తన ట్విట్టర్ అకౌంట్‌లో ఓ వీడియో షేర్ చేసింది. 'గుడ్ ఈవ్‌నింగ్ సార్.. ఈ శుభ దినోత్సవాన మీకు నేను రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలుపుతున్నా. మీరు దేశం కోసం ఎంతో చేస్తున్నారు. మీకు కృతజ్ఞతలు.' అని క్యాప్షన్ ఇచ్చింది. 'హ్యాపీ రక్షా బంధన్ ఏ పీఎంఓ ఇండియా సర్' అని శీర్షిక పెట్టింది. వచ్చే ఏడాది జరిగే ఒలింపిక్స్‌లో పతకాలు సాధించి ఈ సమయానికి మీకు బహుమతిగా ఇస్తా అని పేర్కొంది. కరోనావైరస్ మహమ్మారి కారణంగా, 2020 టోక్యో ఒలింపిక్స్ వచ్చే ఏడాదికి వాయిదా పడింది.

కుషాయిగూడలో భారీ చోరీ

రియల్టర్ ఇంట్లో కోటి రూపాయలకు పైగా సొత్తు చోరీ
సిసి కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు

హైదరాబాద్,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): కుషాయిగూడ సైనికపురిలో భారీ చోరీ జరిగింది. రియల్టర్ నరసింహారెడ్డి కుమారుడి వివాహం ఇటీవల జరిగింది. ఈ వివాహానికి బంధువులు హాజరయ్యారు. అయితే గుర్తుతెలియని దుండగులు బంగారు నగలు, నగదు, వెండి వస్తువులు దోచుకెళ్లారు. వివాహం సందర్భంగా షిరిడీకి వెళ్లి వచ్చేసరికి ఇంట్లో ఈ చోరీ జరిగింది. ఇంట్లో పనిమనుషులు లేకపోవడంతో వారిపైనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇంట్లో ఉన్న స్కూటీని కి.మీ. దూరంలో వదిలి వెళ్లారు. సుమారు కోటి రూపాయలపైనే దొంగతనం జరిగినట్లు నరసింహారెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. సైనిక్ పురిలో నివాసముండే దంపతులు బంధువులు ఇంటికి వెళ్లి వచ్చేసరికి ఇంట్లో చోరీ జరిగినట్టు చెబుతున్నారు. కొద్ది రోజులుగా నేపాల్ కు చెందిన వ్యక్తి తమ ఇంటికి కాపలా ఉంటున్నాడని, ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, నగదు మొత్తం కలిపి కోటి రూపాయల సొత్తును ఎత్తుకెళ్లాడు అంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు నరసింహారెడ్డి. దీంతో స్పాట్ చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆ ఇంటికి చేరుకున్న రాచకొండ క్రైమ్ డీసీపీ యాదగిరి, అడిషనల్ డీసీపీ శ్రీనివాస్ లు చోరీకి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. నేపాల్ వాచ్ మెన్ బీమ్, అతని భార్య 6నెలల నుండి ఆ ఇంటి యజమాని నరసింహారెడ్డి ఇంట్లో పని చేస్తున్నారని తెలుస్తోంది. జూలై 29 న నరసింహారెడ్డి కుమారుడి వివాహం మాదాపూర్ లోని ఓ హోటల్లో జరిగింది. ఫలక్ నామ ప్యాలెస్‌లో రిసెప్షన్ జరిగింది. నిన్న సాయంత్రం ఇంటి నుండి నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు అందరూ రిసెప్షన్ కి వెళ్లారు. ఇంటికి కాపలాగా వాచ్మెన్ అతని భార్య మాత్రమే ఉన్నారు. అంతా పూర్తి అయ్యాక అర్ధరాత్రి 12 గంటలకు కు నరసింహారెడ్డి తండ్రి మరొక వ్యక్తి ఇంటికి తిరిగి వచ్చారు. వచ్చే సరికి ఇంటి గేటు, డోర్లు అన్ని తెరిచి ఉన్నాయి.

మల్లన్న ఆలయానికి భక్తుల రద్దీ

శ్రావణంతో పెరిగిన భక్తుల రాక

సిద్దిపేట,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): శ్రావణమాసం కావడంతో కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయానికి ఆది, సోమవారాలు భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. శ్రావణమాసం కావడంతో మల్లన్న దర్శనం కోసం పొరుగు జిల్లాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రాజగోపుర ఆవరణలో నుంచి కాకుండా క్యూలైన్‌లో ఏర్పాటుచేసిన శానిటైజేషన్ టన్నెల్ ద్వారా భక్తులను లోపలికి అనుమతించారు. భక్తులకు లడ్డూ, పులిహోర ప్రసాదాన్ని అందుబాటులో ఉంచారు. ఇదిలావుంటే కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయ మొక్కుబడి కోడెల విక్రయయత్నం ఘటనలో ఇద్దరు ఆలయ ఉద్యోగులు మ్యాకల పోచయ్య, వెంకటాచారిపై వేటుపడింది. ఈమేరకు ఆలయ ఈవో టంకశాల వెంకటేశ్ వారిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. కొద్ద

ఎపిలో మరో కీలక నిర్ణయం

మహిళా సాధికారిత లక్ష్యంగా దృష్టి
పలు ఒప్పందాలపై కంపెనీలతో ఎంవోయూలు
మహిళా స్వయం సాధికారితపై దృష్టి పెట్టామన్న సిఎం జగన్

అమరావతి,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ):ఎపిలో మరో విప్లవాత్మక చర్యకు సిఎం జగన్ శ్రీకారం చుట్టారు. మహిళా స్వయం సాధికారితపై ప్రభుత్వం పూర్తిగా దృష్టిపెట్టిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. 'గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, అలాగే వ్యవస్థలో దిగువన ఉన్న వారి తలరాతలను మార్చకపోతే మార్పులు సాధ్యంకావు. మహిళల జీవితాలను మార్చాలని ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు. దీనిలో భాగంగా సోమవారం సీఎం వైఎస్ జగన్ సమక్షంలో ప్రఖ్యాత కంపెనీలైన హిందుస్థాన్ యూనిలీవర్, ఐటీసీ, ప్రొక్టర్ అండ్ గాంబిల్‌తో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. ఆగస్టులో 12న వైఎస్సార్ చేయూత ప్రారంభిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన 45?60 ఏళ్లలోపు అర్హత మహిళలకు చేయూతను కల్పించాలి.ఇటీవలే అమూల్ కూడా అందిస్తున్నాం. పారదర్శకంగా, సంతృప్త స్థాయిలో మేము ఈ కార్యక్రమాన్ని అమలు చేసుకుంది.ప్రభుత్వం చేయూత నిస్తుంది, చేస్తున్నామని అన్నారు. ఈ కేటగిరీలో ఉన్న మహిళలు కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. వీరు చాలాకాలంగా నిరాదరణకు గురయ్యారు. వీరంతా స్వయం సహాయక సంఘాల్లో ఉన్నారు. చేయూత ఈ పథం కింద ఇస్తున్నాం. సెప్టెంబరులో కింద ఎంపిక అయిన మహిళలకు వైఎస్సార్ ఆసరా అమలు చేస్తున్నాం. 90 నాలుగేళ్లలో రూ.75వేల ఇస్తాం. ప్రతి ఏటా లక్షల స్వయం సహాయక సంఘాల వారికి రూ.18,750 ఇస్తాం. ఈ సహాయం వారి ఆసరా అమలు చేస్తున్నాం. చాలావరకు జీవితాలను మార్చేందుకు ఉయోగపడాలి. చేయూత అందుకున్న మహిళలకూ ఆసరా స్థిరమైన ఆదాయాలను కల్పించే దిశగా కూడా వర్తిస్తుంది. 9 లక్షల మంది వారికి ఉపాధి అవకాశాలను మహిళలకు దాదాపు రూ.6,700 కోట్లు ఆసరా కింద ఏటా ఇస్తున్నాం. ఇలా ప్రతి ఏటా రూ.11వేల కోట్ల చొప్పున, నాలుగేళ్లపాటు రూ.44వేల కోట్ల దాదాపుగా కోటి మంది మహిళల చేతికి ఇస్తున్నాం. ఈ సహాయం వారికి స్థిరమైన ఆదాయాలు ఇచ్చేదిగా, స్థిరమైన ఉపాధి కల్పించేదిగా ఉండాలి. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, మహిళల జీవితాలను మారుస్తుంది. సమాజంలో అణగారిన వర్గాల్లోని మహిళల జీవితాల్లో వెలుగును నింపుతుంది. వారి కాళ్లమీద వాళ్లు నిలబడగలిగేలా మీరు సహకారం అందించాలి' అని సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాంబిల్ సీనియర్ మేనేజర్ జోసెఫ్‌వక్కీ, ఐటీసీ డివిజనల్ సీఈవో రజనీకాంత్ కాయ్, హెచ్‌యూఎల్ జీఎస్ఎం చట్ల రామకృష్ణారెడ్డి వివిధ కంపెనీల ప్రతినిధులు, సంబంధిత ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

అమరావతి కోసం రాజీలేని పోరాటం చేయాలి

రాజీనామాలతో లాభం లేదన్న ఎంపి రఘురామ
తనను తిట్టి బంగారు భవిష్యత్ పాడు చేసుకోవద్దని హితవు

న్యూఢిల్లీ,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): అమరావతి కోసం తొందరపడి ఎవరూ రాజీనామాలు చేయొద్దని నర్సాపురం ఎంపీ రఘురామ కృష్ణంరాజు సూచించారు. దీంతో పోరాటం వీక్ కాగలదన్నారు. చేయాల్సింది రాజీనామాలు కాదని, రాజీలేని పోరాటమన్నారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన బీటెక్ రవి గురించి మాట్లాడుతూ.. రాజీనామాను ఉపసంహరించుకోవాలని కోరారు. కౌన్సిల్‌లో ఉండి పోరాటం చేయాలన్నారు. రాజీనామా చేస్తే తనలాగా రక్షణ లేకుండా పోతుందని, తనకైతే కేంద్రం భద్రత కల్పిస్తుందన్న నమ్మకముందన్నారు. జనసేన అధినేత పవన్ రాజీనామా వ్యాఖ్యలపై స్పందించిన ఆయన.. రాజీనామాలు వృథా ప్రయాస అన్నారు.ఆయా ప్రాంతాల్లోని ప్రజాప్రతినిధులు ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవడానికి ఓటింగ్ నిర్వహించాలని సూచించారు. దాన్నిబట్టి మీరు నిర్ణయాలు తీసుకోవాలన్నారు. వైసీపీ నేతలకు ఎంపీ రఘురామకృష్ణంరాజు ఓ హెచ్చరిక చేశారు. తనను తిట్టి బంగారు రాజకీయ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. తనను తిట్టమన్నారని తాత్కాలికంగా తిట్టి పర్మినెంట్‌గా భవిష్యత్తును కోల్పోవద్దన్నారు. సోమవారం ఢిల్లీలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను నమ్ముకుని.. ప్రజలకు డబ్బులు ఇస్తే ఓట్లు వేస్తారని అనుకుంటే పొరపాటన్నారు. ఎన్నికలకు నాలుగు రోజుల ముందు చంద్రబాబు నాయుడు మహిళలకు రూ. 10వేలు ఇచ్చారని.. కానీ ఓట్లు రాలేదన్న విషయం ఒక్కసారి ఆలోచించాలన్నారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా వెళ్లి, ప్రజల తిరస్కారానికి గురికావద్దని రఘురామ వైసీపీ నేతలకు సూచించారు.ప్రజలు సంతోషంగా ఉన్నారని గుండెల మీద చేయి వేసుకుని చెప్పగలరా అని ప్రశ్నించారు. కొవ్వొత్తులతో కొంతమంది హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని.. అయితే అవి సంతాపానికి సూచనగా ఉపయోగిస్తారని తెలియదా అని ఎద్దేవా చేశారు. అయితే మనసులో మాట బయటపెట్టడానికి వాళ్లు ఇలా చేసి ఉంటారన్నారు. మనస్సాక్షిని నమ్మాలని, సాక్షిని కాదన్నారు. ముఖ్యమంత్రి జగన్ రెఫరెండమ్‌కు వెళ్లరని అర్థమైందన్నారు. నంతపురం వాళ్లు విశాఖ వెళ్లాలంటే 24 గంటల సమయం పడుతుందని.. విశాఖ దూరమని వ్యాఖ్యానించారు. అమరావతికి వ్యతిరేకమై ప్రజాప్రతినిధులు రాజకీయ భవిష్యత్తును కోల్పోవద్దన్నారు. సంక్షేమ పథకాలపై మాట్లాడుతూ.. అవి గెలుపు గుర్రాలు కావన్నారు. ఇప్పుడున్న ఆర్థికపరిస్థితుల్లో చాలా కష్టమని వ్యాఖ్యానించారు. ఒకవేళ డబ్బులతోనే గెలుపు వస్తుందంటే.. ఎన్నికల ముందు చంద్రబాబు 10వేలు ఇస్తే ప్రతిపక్షంగా ఎంత కంగాంపడ్డామో తెలియదా అన్నారు. కానీ తర్వాత ఏమైందని అవి టీడీపీకి ఓట్లు తీసుకురాలేదని.. ఆ విషయాన్ని అధికార ంలో ఉన్న వైసీపీ నేతలు గుర్తుంచుకోవాలన్నారు.

జితో కొవిడ్ కేర్ సెంటర్' ను ప్రారంభించిన మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్,ఆగష్టు 3: బేగంపేటలోని 'జితో కొవిడ్ కేర్ సెంటర్' ను ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..వంద పడకల హాస్పిటల్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇంత మంచి కార్యక్రమం చేసిన మహవీర్, జితో టీంకు మంత్రి అభినందనలు తెలిపారు. కరోనా కట్టడి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రభుత్వం శక్తి వంచన లేకుండా పని చేస్తుందన్నారు. మహవీర్ హాస్పిటల్ అధ్వర్యంలో పేదల కోసం కొవిడ్ కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

కరోనాను అందరం కలిసి కట్టుగా ఎదుర్కొందామన్నారు. కరోనా వచ్చిన వారి పట్ల దురుసుగా ఉండకూడదని మంత్రి సూచించారు. కరోనా రాకుండా అడ్డుకోవాలి కానీ, వచ్చిన వారిని కాదన్నారు. ఊర్లో లోకి రానివ్వం, ఇండ్లను ఖాళీ చేయించడం కరెక్ట్ కాదు. ఇలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీఎం కేసీఆర్ తో మాట్లాడి జైన్ కమ్యూనిటీ పెద్దలను కలిపిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పాల్గొన్నారు.

అమరావతిపై టిడిపి ఎమ్మెల్యేలతో రాజీనామా చేస్తారా

చంద్రబాబుకు మంత్రి అనిల్ యాదవ్ సవాల్

అమరావతి,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): మూడు రాజధానుల వ్యవహారం విషయంలో అధికారపార్టీపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి. తాజాగా ఈ వ్యవహారంపై మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ టిడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి సవాల్ విసిరారు.

మూడు రాజధానులు వద్దంటున్న చంద్రబాబు, టీడీపీ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు. చంద్రబాబుకు దమ్ముంటే తన సవాల్ స్వీకరించాలని కూడా అనిల్ వ్యాఖ్యానించారు. అన్ని ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం. మూడు రా1జధానులపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయాన్ని ప్రజలంతా హర్షిస్తున్నారు. అమరావతి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. అభివృద్ధి ఒకే ప్రాంతంలో కేంద్రీకృతమైతే ప్రాంతీయ అసమానతలు వస్తాయి. అమరావతిని ఎక్కడ రాజధానిగా తీసేయలేదు. అదనంగా మరొ రెండు రాజధానులు వస్తున్నాయి. అభివృద్ధి కోసం నాలుగు ప్రాంతీయ అభివృద్ధి బోర్డులను ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారు. రాష్ట్రం విడిపోయినప్పుడు చంద్రబాబు ఇంత గగ్గోలు పెట్టలేదు. బినామీలు నష్టపోతారని ఇప్పుడు చాలా బాధపడిపోతున్నారు. చంద్రబాబు హైదరాబాద్‌లో సొంత ఇల్లు కట్టుకున్నారు కానీ ఆంధ్రప్రదేశ్‌లో కట్టుకోలేదు. ఇక్కడ అక్రమ కట్టడంలో తలదాచుకుంటు న్నారు. ఆయన ఐదు నెలల నుంచి హైదరాబాద్‌లోనే ఉంటున్నారు. రాజధానికి లక్ష కోట్లు ఖర్చు అవుతుంది. ఎక్కడ నుంచి తేవాలి ఆ లక్ష కోట్ల రూపాయిలని అనిల్ ప్రశ్నించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ భూమిని రాజధానిగా పెట్టాలని అసెంబ్లీలో చెప్పారు. ఆయన నిర్ణయాన్ని రాష్ట్ర ప్రజలు స్వాగతిస్తున్నారు. రాష్ట్ర విభజన సమయంలో కూడా చంద్రబాబు ఇంత రాద్దాంతం చేయలేదు. ఇక పవన్ కల్యాణ్ ఎప్పుడు కన్ఫ్యూజన్‌లో ఉంటారు. ఎప్పుడు ఏమి మాట్లాడతారో ఎవరికి తెలియదు. పవన్ గురించి మాట్లాడటం అనవసరం. ఒకసారి బీజేపీ అంటారు, ఇంకోసారి టీడీపీ అంటారు. బీటెక్ రవి రాజీనామా వలన ఎలాంటి ఉపయోగం లేదు. ఆయన స్ఫూర్తితో టీడీపీ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి' అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అంతటితో ఆగని ఆయన జనసేన అధినేత పవన్ కల్యాణ్ గురించి కూడా మాట్లాడారు. పవన్‌కళ్యాణ్ ఎప్పుడు ఎవరితో ఉంటారో ఆయనకే తెలియదని చెప్పుకొచ్చారు. అమరావతిని మార్చడం లేదు. మరో రెండు రాజధానులు ఏర్పాటు చేస్తున్నాం. అమరావతికి ప్రాధాన్యం తగ్గదు. అన్ని ప్రాంతాల అభివృద్ధే మా ధ్యేయం. రాష్ట్ర విభజన సమయంలోనూ చంద్రబాబు ఇంత గగ్గోలు పెట్టలేదు. అమరావతిపై జగన్‌కు ప్రేమ ఉంది కాబట్టే సొంత ఇల్లు కట్టుకున్నారు. చంద్రబాబు ఐదేళ్లు సీఎంగా ఉండి అమరావతిలో ఇల్లు ఎందుకు కట్టుకోలేదన్నారు. 8 నెలలుగా చంద్రబాబు రాష్ట్రానికి చుట్టపు చూపుగా వచ్చి వెళుతున్నారు' అని అనిల్ విమర్శలు గుప్పించారు

ఈ-సేవలతో మెరుగైన పారదర్శక పాలన

ఎక్కడి నుంచయినా పనిచేసే అవకాశం: సిఎస్

హైదరాబాద్,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం కోసమే ఈ-సేవలను ప్రారంభించామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ అన్నారు. ప్రస్తుత సచివాలయం బీఆర్కే భవన్‌లోని మరో 8 శాఖలు, 2 శాఖాధిపతుల కార్యాలయాల్లో ఈ-సేవలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎస్ సోమేశ్ కుమార్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాల్లో సమర్థమైన, కచ్చితమైన సేవలు అందించడానికి ఈ-సేవలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఎక్కడి నుంచైనా పని చేస్తూ సమర్థమైన పాలన అందించొచ్చు అని సీఎస్ పేర్కొన్నారు. సచివాలయంలోని 15 శాఖల్లో ఈ-సేవలు అమలు చేస్తున్నామని తెలిపారు. వారంలోగా మిగిలిన శాఖల్లోనూ ఈ-సేవల అమలును పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సీఎస్ ఆదేశించారు.

సెక్రటేరియట్‌లోని వైద్యారోగ్య శాఖ, ఎ÷-లానింగ్, కార్మిక శాఖ, బీసీ సంక్షేమం, ఎస్సీ అభివృద్ధి శాఖ, మైనార్టీ సంక్షేమం, గిరిజన సంక్షేమం, హోంశాఖలతో పాటు వీసీబీ, వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో సోమవారం ఈ-సేవలనుప్రారంభించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ సెక్రటేరియట్‌లో 15శాఖల్లో ఈ-ఆఫీసును అమలు చేస్తున్నామని చెప్పారు. మిగిలిన శాఖల్లోనూ వారంలోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.సెక్రటరీ విజయ కుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య భూమిపూజకు సంగ్రామ్ మహారాజ్‌కు ఆహ్వానం

సంగారెడ్డి,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): అయోధ్య రామజన్మభూమిలో ఈ నెల 5న నిర్వహించనున్న రామ మందిర నిర్మాణానికి సంబంధించిన భూమిపూజలో పాల్గొనేందుకు నారాయణఖేడ్ మండలం కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ మహరాజ్‌కు ఉత్సవ కమిటీ ఆహ్వానం పంపింది. ఈ మేరకు రామాలయ నిర్మాణ కమిటీ సంగ్రామ మహరాజ్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించింది. అఖిలభారత సాధుసంతుల కమిటీలో సంగ్రామ మహరాజ్ తెలంగాణ ప్రాంతప్రతినిధిగా ఉన్నారు. ఆహ్వానంతో పాటు విమానంలో అయోధ్యకు చేరుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు కూడా చేశారని, సోమవారం అయోధ్య వెళుతున్నట్లు సంగ్రామ మహరాజ్ తెలిపారు. తెలంగాణ నుంచి సాధు సంతుల విభాగంలో ఆయన ఒక్కరికే ఆహ్వానం అందడం పట్ల ఆశ్రమవాసులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అయోధ్య రామాలయ నిర్మాణం భారతీయుల చిరకాల స్వప్నం అన్నారు. తాను అయోధ్యలో జరిగిన శిలన్యాస్, రామజ్యోతి, కరసేవ, కార్యక్రమాల్లోను పాల్గొన్నానని తెలిపారు. కాగా అయోధ్య రామాలయ భూమి పూజలో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా కేవలం 200 మందికి మాత్రమే అనుమతి ఉంది. అందులో తెలంగాణ నుంచి నారాయణఖేడ్‌కు చెందిన సంగ్రామ మహరాజ్‌కు అవకాశం రావడం పట్ల ఈ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

అందరికీ పెద్దన్న మన కేసీఆర్

-మంత్రి ఎర్రబెల్లి రక్షబంధన్ శుభాకాంక్షలు

హైదరాబాద్,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో అందరికీ అన్నగా....ఆడపిల్లలకు తండ్రిలా ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నివిధాలుగా అండగా ఉన్నారని పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.

అభివృద్ధితో పాటు స్త్రీ, శిశు సంక్షేమానికి , రక్షణకు అనేక పథకాలు అమలుచేస్తున్నారనిపేర్కొన్నారు. రాఖీపండగ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలకనుగుణంగా సమాజంలో మహిళల పట్ల మరింత గౌరవం పెరిగేలా మనమంతా ప్రవర్తించాలని అన్నారు. మహిళల్ని తోబుట్టువులుగా గౌరవించే సంస్కృతి మరింతగా అభివృద్ధి కావాలన్నారు. మహిళల సంక్షేమానికి సీఎం కేసీఆర్ నేతృత్వం లో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య ఇస్తుందన్నారు. మహిళల స్వావలంబన , అభివృద్ధి, భద్రతలో మన రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా ఉందని చెప్పారు. మహిళల కోసం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆరోగ్యలక్ష్మీ, అమ్మఒడి, కేసీఆర్‌కిట్‌లు, తక్కువ వడ్డీకే రుణాలు వంటివి అమలు జరుగుతున్నాయని తెలిపారు. కరోనా కారణంగా తగు జాగ్రత్తలు పాటిస్తూ ఈ పండగను ప్రజలు ఘనంగా జరుపుకోవాలని సూచించారు. కరోనా నియంత్రణలో ప్రజలు స్వీయనియంత్రణ, సామాజిక దూరం పాటిస్తూ భాగస్వాములు కావాలన్నారు.

ఇక్బాల్ అన్సారీకి అందిన అయోధ్య ఆహ్వానం

లక్నో,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): అయోధ్య భూవివాదంలో వ్యాజ్యం వేసిన ఇక్బాల్ అన్సారీకి కూడా రామాలయ భూమిపూజ ఆహ్వాన పత్రిక అందింది. శ్రీరాముడి ఆశీస్సుల వల్లే తనకు ఆహ్వాన పత్రిక అంది ఉంటుందని ఇక్బాల్ అన్నారు. అయోధ్యలో రామాలయం కట్టడం అంటే.. ఈ పట్టణ ప్రజలు అభివృద్ధికి నోచుకోవడమే అన్నారు. అయోధ్యలో ఆలయాన్ని నిర్మించడాన్ని స్వాగతిస్తున్నానని, ఇక్కడ పరస్పర సహకారం ఉందని, వివక్ష లేదని, ఆలయ నిర్మాణం వల్ల పాజిటివ్ సెంటిమెంట్ వ్యాపిస్తుందని, కొత్త ఉపాధి లభిస్తుందని, రాబోయే రోజుల్లో అయోధ్యలో బోలడన్ని పరిశ్రమలు ఏర్పాడుతాయని ఇక్బాల్ అభిప్రాయపడ్డారు.

1952లో అయోధ్య భూవివాదంపై అయిదుగురు ముస్లింలు కేసు వేశారు. రామ్‌లల్లా విరాజితులైన ప్రదేశంలో బాబ్రీ మసీదు ఉన్నట్లు ఈ అయిదుగురూ కోర్టును ఆశ్రయించారు. దాంట్లో హసిమ్ అన్సారీ ఒకరు. ఆయన కుమారుడే ఇక్బాల్ అన్సారీ. మహంతి జ్ఞాన్‌దాస్‌తో ఇక్బాల్ తండ్రికి మంచి స్నేహం ఉండేది. ప్రస్తుతం ఇక్బాల్ అన్సారీ ఓ చిన్న షాపు నడుపుతున్నాడు. అయితే బాబ్రీ కేసులో ఇక్బాల్ తరపున ఆల్ ఇండియా ముస్లిం లా బోర్డు, సున్నీ బోర్డు, బాబ్రీ మసీదు యాక్షన్ కమిటీలు ఖర్చులు భరించాయి. అయోధ్యలో రామాలయ నిర్మాణానికి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఇక్బాల్ గౌరవించారు.

హోం ఐసోలేషన్‌లో కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్

న్యూఢిల్లీ,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ స్వీయ ఐసోలేషన్‌లో ఉన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాను శనివారం కలిసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అమిత్ షాకు కరోనా లక్షణాలు కనిపించడంతో పరీక్ష చేయించుకోగా ఆదివారం పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. దీంతో తనను కలిసిన వారంతా హోమ్ క్వారంటైన్‌లో ఉండాలని ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో అమిత్ షాను కలిసిన పలువురు ఐసోలేషన్‌లో ఉంటున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో తాను కూడా స్వీయ ఐసోలేషన్ విధించుకున్నట్లు కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ తెలిపారు. మరోవైపు ఆయన ఆరోగ్యంగానే ఉన్నారని రవిశంకర్ ప్రసాద్ కార్యాలయం సోమవారం తెలిపింది.

కుల్‌భూషణ్‌కు న్యాయసాయం

-ఇస్లామాబాద్ హైకోర్టు ఆదేశాలు

ఇస్లామాబాద్,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): కుల్‌భూషణ్ జాదవ్‌కు న్యాయ సలహాదారును నియమించేందుకు భారత అధికారులకు అవకాశం ఇవ్వాలని ఇస్లామాబాద్ హైకోర్టు సోమవారం పాకిస్తాన్ ప్రభుత్వానికి సూచించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ నెలకు వాయిదా వేసింది. ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వం సివిల్ కోర్టులలో సైనిక కోర్టు ఉత్తర్వులను సమీక్షించడానికి అనుమతించే ఆర్డినెన్స్‌ను ప్రవేశపెట్టింది. దీనిపై అధికార పార్టీపై ప్రతిపక్షాలు ఆగ్రహంతో ఉన్నాయి. జాదవ్‌కు ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకుంటున్నారని ఆరోపిస్తూ ప్రతిపక్ష పార్టీలు నిరసనకు దిగాయి. అయితే, ప్రభుత్వం ఈ ఆరోపణలను ఖండించింది. సైనిక కోర్టు ఆదేశించిన మరణశిక్షను సమీక్షించటానికి పాకిస్తాన్‌ను కోరిన అంతర్జాతీయ న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా ఈ చర్య తీసుకుంటున్నట్లు స్పష్టం చేసింది. భారత కమాండర్ కుల్‌భూషణ్ సుధీర్ జాదవ్ కుఉపశమనం కలిగించే ఉద్దేశ్యంతో రహస్యంగా ఒక ఆర్డినెన్స్ ను తీసుకువచ్చారన్న ఆరోపణలను న్యాయ మంత్రిత్వ శాఖ ఖండించింది. ఐసీజే ఆదేశాలకు అనుగుణంగానే తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపింది. కుల్భూషణ్ జాదవ్ కు న్యాయ ప్రతినిధిని నియమించేలా భారత్ కు అవకాశం ఇవ్వాలని ఇస్లామాబాద్ హైకోర్టు సూచించిన నేపథ్యంలో.. న్యాయ సలహాదారుడిని పాకిస్థాన్ పంపేందుకు భారత ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. తమ దేశానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నాడన్న ఆరోపణలపై భారత నేవీ మాజీ అధికారి కుల్భూషణ్ జాదవ్‌ను పాకిస్తాన్ అరెస్టు చేసింది. అనంతరం మిలటరీ కోర్టు జాదవ్‌కు మరణశిక్ష విధించింది. మరణశిక్షను ఇచ్చే విధానాన్ని పాకిస్థాన్ ప్రభుత్వం సమీక్షించాలని కోరుతూ భారత ప్రభుత్వం ఐసీజేలో సవాలు చేసింది. జాదవ్‌కు 'అనియంత్రిత' కాన్సులర్ ప్రవేశం కోసం భారత్ చేసిన అభ్యర్థనలకు పాకిస్తాన్ స్పందించలేదు.

అధిక ధరలు కరోనా మందుల విక్రయం

-చర్యలు తీసుకోవాలని మంత్రి వేముల ఆదేశాలు

నిజామాబాద్,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): ఓవైపు కరోనా వైరస్ ప్రపంచాన్ని వణికిస్తుంటే.. మరోవైపు కరోనానే క్యాష్ చేసుకుంటున్నారు... ఇప్పటికే కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు కరోనా రోగులకు లక్షల్లో బిల్లులు వేసి.. ముక్కుపిండి మరీ డబ్బులు వసూలు చేస్తుండగా. ఇక, కొన్ని మెడికల్ షాపులు కూడా కోవిడ్ మందులను అధిక ధరలకు విక్రయిస్తూ. ప్రజలను మోసం చేస్తున్నాయి.. ఈ వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి.. కోవిడ్ మందులు అధిక ధరకు విక్రయించే మెడికల్ షాపులను గుర్తించి.. వెంటనే సీజ్ చేయాలంటూ నిజామాబాద్ జిల్లా కలెక్టర్, డ్రగ్ కంట్రోల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 70 వెంటి లేటర్లు అందుబాటులోకి వచ్చాయన్న మంత్రి.. ఐసోలేషన్ బెడ్లు 450కి పెంచేందుకు వెంటనే 68 లక్షలు మంజూరు చేయనున్నట్టు హామీ ఇచ్చారు. జిల్లాకు కోవిడ్ అత్యవసర మందులు పంపాలని ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్‌ని ప్రశాంత్‌రెడ్డి కోరారు.. దీంతో. మంగళవారం జిల్లాకు కోవిడ్ అత్యవసర మందులు చేరుకోనున్నాయి.

ఆర్థిక ఊబిలో ఎపి పరిస్థితి

-బకాయలు రాకపోవడంతో అగమ్యగోచరం

అమరావతి,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): సమైక్య రాష్ట్ర విభజనతో పీకల్లోతు ఆర్థిక కష్టాలతో ఉన్న ఆంధ్రప్రదేశ్ పరిస్థితి మరింత ఘోరంగా మారనుంది. పునర్వ్యవస్థీకరణ చట్టంలోని వివిధ అంశాలు ఇప్పటికీ అమలుకు నోచుకోని సంగతి తెలిసిందే. ప్రత్యేక మోదా దక్కలేదు సనరికదా...ప్రత్యేక ప్యాకేజీ నిధులు కూడా రావడం లేదు. దీనికితోడు సిఎం జగన్ వివిధ పథకాలకు ఇబ్బడిముబ్బడి నేరుగా డబ్బులు కేటాయించడం, వ్యక్తిగత ప్రయోజనాలు తీర్చేలా డబ్బులు బదిలీ చేయడంతో పరిస్థితి దారుణంగా మారింది. దీంతో రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారింది. దీనికి తోడు, ఇప్పుడు జిఎస్‌టి నిధుల కోత కూడా రావడంతలో రాష్ట్రం పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలోకి పడ్డట్లు అయ్యింది. 2017-18 నుండి ఈ ఏడాది జూన్ వరకు 64,185 కోట్ల రూపాయలు జిఎస్‌టి రాష్ట్రానికి రావాల్సి ఉంటే, గత ఆర్థిక సంవత్సరాంతానికి 56,755 కోట్ల రూపాయలు మాత్రమే రాష్ట్ర ఖజానాకు వచ్చాయి. అంటే, 7,825 కోట్ల రూపాయల లోటు. ఆ మొత్తం కేంద్రం నుండి రావాల్సి వుంది. రాష్ట్ర దుస్థితిని పేర్కొంటూ పదేపదే విజ్ఞప్తులు చేసిన తరువాత 3,410 కోట్ల రూపాయలు ఒకసారి, 229 కోట్ల రూపాయలు ఇంకోసారి విడుదల చేసింది. ఇంకా, విడుదల కావాల్సి ఉన్న 4,186 కోట్ల రూపాయల మీద రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకున్న ఆశలు కేంద్రం తాజా నిర్ణయంతో ఆవిరైనట్టే! అలా అయితే, రాష్ట్ర ఆర్థిక స్థితి మరింత దిగజారనుంది!

జిఎస్టీ తగ్గింపు వల్ల ఇప్పుడు ఇంతనష్టం వస్తోందని ప్రకటించడం కేవలం వ్యాపారధోరణి తప్ప మరోటి కాదు. జిఎస్టీ అమలు కోసం తొందరపాటు ప్రదర్శించిన సమయంలోనే దీనిపై సవాలక్ష అనుమానాలు వచ్చాయి. నోట్లరద్దు సమయంలో వ్యవహరించిన తొందరపాటునే ఇక్కడా ప్రదర్శిస్తున్నారని కూడా అన్నారు. ఇలా అనేకులు తమ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా, కొన్ని రంగాలకు పన్నులు వద్దనో లేదా శ్లాబ్ రేటు తగ్గించాలనో తెలంగాణ, ఆంధ్రా ప్రభుత్వాలు కేంద్రానికి సూచించినా పెడచెవిన పెట్టారు. ఎందుకంటే పెద్దనోట్ల రద్దు తరవాత పడుతున్న కష్టాలు ఇంకా కొనసాగుతున్నాయి. ఇకపోతే జిఎస్టిపై చిన్న, మధ్యతరగతి వ్యాపారులు ఆందోళనతో ఉన్నారు. జర్మనీ, జపాన్ వంటి దేశాలు కూడా జిఎస్టి అమలుకు 12 నుంచి 18 నెలల కాలాన్ని వెచ్చించారు. ఇప్పుడు ఆ బకాయాలను రాష్ట్రాలకు చెల్లించకపోవడంతో ఇప్పుడు ఎపిలాంటి రాష్ట్రాలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.

జిల్లాలో రామ్మోహన్ దూకుడు

అచ్చెన్న అరెస్ట్‌తో మరింత చురుకైన పాత్ర
పార్టీ శ్రేణుల్లో భరోసా నింపుతున్న యువనేత

శ్రీకాకుళం,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): తెలుగు దేశం పార్టీలో ఎర్రన్నాయుడు తరవాత ఫైర్ బ్రాండ్‌గా మారిన అచ్చన్నాయుడు ఇఎస్ఐ స్కామ్‌లో జైలుకు వెళ్లడంతో ఇప్పుడు టిడిపి నేతగా

పాలనలో పారదర్శకత కోసమే ఈ-సేవలు

హైదరాబాద్,ఆగష్టు 3: ప్రస్తుత సచివాలయం బీఆర్కే భవన్‌లోని మరో 8 శాఖలు, 2 శాఖాధిపతుల కార్యాలయాల్లో ఈ-సేవలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎస్ సోమేశ్ కుమార్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాల్లో సమర్థమైన, కచ్చితమైన సేవలు అందించడానికి ఈ-సేవలను అమలు చేస్తున్నామని చెప్పారు. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం కోసమే ఈ-సేవలను ప్రారంభించామన్నారు. ఎక్కడి నుంచైనా పని చేస్తూ సమర్థమైన పాలన అందించొచ్చు అని సీఎస్ పేర్కొన్నారు. సచివాలయంలోని 15 శాఖల్లో ఈ-సేవలు అమలు చేస్తున్నామని తెలిపారు. వారంలోగా మిగిలిన శాఖల్లోనూ ఈ-సేవల అమలును పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సీఎస్ ఆదేశించారు.

సెక్రటేరియట్‌లోని వైద్యారోగ్య శాఖ, ప్లానింగ్, కార్మిక శాఖ, బీసీ సంక్షేమం, ఎస్సీ అభివృద్ధి శాఖ, మైనార్టీ సంక్షేమం, గిరిజన సంక్షేమం, హోంశాఖలతో పాటు పీసీబీ, వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో సోమవారం ఈ-సేవలనుప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ స్పెషల్ సీఎస్ రాణి కుముదిని, ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి రవి గుప్తా, పీసీబీ మెంబర్ సెక్రటరీ నీతూ కుమారి ప్రసాద్, ఆర్థిక శాఖ స్పెషల్ సెక్రటరీ రోనాల్డ్‌రాస్, ఎస్సీ అభివృద్ధి శాఖ స్పెషల్ సెక్రటరీ విజయ కుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కరోనాకు ప్రపంచస్థాయి వైద్యం

అంతటా ఒకే విధానం ఉండాలన్న ఈటెల

హైదరాబాద్,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): ప్రపంచ వ్యాప్తంగా కరోనా చికిత్సకు అందుబాటులో ఉన్న పద్ధతులను తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈటెల రాజేందర్ తెలిపారు. ఇన్ఫెక్షన్ డిసీజ్‌లో నైపుణ్యం గల డాక్టర్స్‌తో తెలంగాణలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్, చికిత్స అందిస్తున్న డాక్టర్స్‌తో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఈటెల మాట్లాడుతూ... కరోనాకు రాష్ట్రమంతా ఒకే వైద్య విధానం ఉండాలని స్పష్టం చేశారు. కరోనా వచ్చిన వారు జబ్బుతో కంటే భయంతో ఎక్కువ మంది చనిపోతున్నారన్నారు. పాజిటివ్ పేషెంట్లలో ధైర్యం నింపాలని సూచించారు. యాంటీ వైరల్ మందులకంటే స్టెరాయిడ్ మందులు ఎక్కువ మందికి నయం చేస్తాయన్నారు. సీటీ స్కాన్ వల్ల ప్రయోజనం లేదని... ఎంత తొందరగా చికిత్స మొదలు పెడితే మరణాలను అంత తగ్గించవచ్చని మంత్రి ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. అమెరికాకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ విజయ్ ఎల్దంది, హైదరాబాద్‌కు చెందిన డా.ఎంవీ రావు, డాక్టర్ సునీత, చెస్ట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహబూబ్ ఖాన్, ఫీవర్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్, నిమ్స్ వైద్యులు గంగాధర్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని ఆసుపత్రుల వైద్యులకు పలు సూచనలు ఇచ్చారు.

రాష్ట్రపతికి రాఖీలు కట్టిన నర్సులు



న్యూఢిల్లీ: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవిందర్‌కు నర్సులు రాఖీలు కట్టారు. రాష్ట్రపతిభవన్‌లో సోమవరం రక్షా బంధన్ వేడుక జరిగింది. ఈ సందర్భంగా భారత నర్సుల శిక్షణ సంఘానికి చెందిన నర్సులు, మిలిటరీలో వైద్య సేవలందిస్తున్న నర్సులతోపాటు రాష్ట్రపతి ఎస్టేట్ దవాఖానలో విధులు నిర్వహించే నర్సుల్లో కొందరు రాష్ట్రపతికి రాఖీలు కట్టారు. రామ్‌నాథ్ సతీమణి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రపతి దంపతులతోపాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నర్సులు కరోనా నిబంధనలు పాటించారు. కరోనా పోరులో భాగంగా మనుషుల ప్రాణాలను కాపాడుతున్న నర్సుల సేవలు ఎంతో గొప్పవని రామ్‌నాథ్ కోవింద్ ఈ సందర్భంగా కొనియాడారు.

రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు

వేములవాడ, ఆగష్టు 3 (నేటినిజం ప్రతినిధి):వేములవాడ లో సోమవారం రాఖీ పౌర్ణిమ సందర్భంగా కొన్ని కుటుంబాల వారు యజ్ఞోపవితాన్ని ధరించి పూజలు నిర్వహించారు.

దీని అనంతరం అన్న చెల్లి తమ్ముడు అక్కలకు అనుబంధంగా నిలిచే పండుగ రాఖీ పౌర్ణమి కావడంతో పెద్ద ఎత్తున అన్న తమ్ములకు అక్క చెల్లెలు రాఖీ కట్టి ఆత్మబంధం పొందారు. సోదరులకు రాఖీ లు కట్టి ఇంట్లో తయ్యారు చేసిన స్వీట్స్ తినిపించి ఆత్మీయతను పంచుకున్నారు.

కరోనా ప్రభావంతో దూరప్రాంతాల్లో ఉన్న వారు రావడం కుదరక పోవడంతో ఇంట్లో నే ఉన్న చెల్లెల్లతో వారి రాఖీలు కూడా కట్టించారు. వీరు కట్టిన రాఖి లన్నీ ఇంట్లో ఉన్న వస్తువుల తో తయారు చేసినవి , కొందరు వారి రాఖీలు కట్టినప్పుడు వీడియో కాల్ ద్వారా చూపించి శుభాకాంక్షలు తెలుపుకు న్నారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ ఆది శ్రీనివాస్ ,బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణకిసోదరిలు రాఖీ కట్టారు . వారుమాట్లాడుతూ వేములవాడ ప్రజలందరికీ రాఖీ పండుగ శు భాకాంక్షలు తెలిపారు .ఈ పండుగ ఆత్మీయ బంధాలకుప్రతీక అని అన్నారు

త్వరలో మహబూబ్ నగర్ జిల్లాకు పెద్ద పరిశ్రమ - మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్ , ఆగష్టు 3: సమైక్య పాలనలో చిన్న నీటి వనరులను పూర్తిగా నిర్వీర్యం చేశారు, తెలంగాణ ఏర్పాటైన తర్వాతే చెరువులకు పునర్వైభవం వచ్చిందని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్ నగర్ పట్టణంలో రూ.1.70 కోట్లతో పాలకొండ చెరువు పునరుద్ధరణ పనులను ప్రారంభించారు. చెరువు కట్టలపై సైకిల్ కూడా వెళ్లలేని దుస్థితి ఉండేదని, ప్రస్తుతం మిషన్ కాకతీయ ద్వారా పనులు చేసిన తర్వాత కార్లు, లారీలు కూడా వెళు న్నాయని మంత్రి తెలిపారు.

ఒకప్పుడు చెరువులో నిండుగా నీళ్లు ఉండడంవల్ల అటు వ్యవసాయంతోపాటు చేపలు పెంపకం కూడా ఉండేదన్నారు. ప్రస్తుతం చెరువులకు పునర్వైభవం రావడం ద్వారా గ్రామాలు కొత్త రూపు సంతరించు కుంటున్నాయని తెలిపారు. ప్రాజెక్టుల ద్వారా నీళ్లు అందిస్తుండటంతో బొంబాయి, దుబాయ్ వలసలు తగ్గిపోతున్నాయన్నారు. త్వరలో మహబూబ్ నగర్ జిల్లాకు పెద్ద పరిశ్రమ రాబోతుందని వెల్లడించారు.

కొలువుల చదువులకు 'పట్టా'భిషేకం

ప్రధాని నరేంద్ర మోదీ శనివారం 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్' కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగాల కోసం ఎదురు చూసే భారతీయ యువతంతా ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదిగాలనే లక్ష్యంతో 'నూతన విద్యావిధానం-2020'ఉండనుందని అన్నారు. విద్య అంటే ఉద్యోగం కోసం చేసే సాధన మాత్రమే కాదు. చదువులతో యువత సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం జరుగుతూనే, అర్హతకు తగిన కొలువులు స్వంతం చేసుకొనుటలో ఉపయోగపడాలి. గత మూడు దశాబ్దాలకు పైగా అమలులో ఉన్న 10+2+3 విద్యావిధానంలో పాఠశాల విద్య ద్వారా 1-10, ఇంటర్మీడియట్, డిగ్రీ, పిజీ, యంఫిల్ మరియు పిహెచ్‌డి అందించబడుతున్నాయి. గత వారం కేంద్ర మంత్రివర్గ సమావేశంలో డా: కస్తూరి రంగన్ నేతృత్వంలో రూపొందించిన నూతన విద్యావిధానాన్ని ఆమోదించి, నైపుణ్యాలను పెంపొందిస్తూ, కొలువులు అందించగల చదువులకు శ్రీకారం చుట్టారు. మార్కుల ఆధారిత చదువులకు స్వస్తి పలికి, ఉద్యోగఉపాధిని చూపగల విద్యకు తలుపులు తెరిచే కొత్త చదువులు రానున్నాయని రంగరాజన్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆధునిక అవసరాలకు అనుగుణంగా సాంప్రదాయ విద్యకు మంగళం పలికి, సృజనశీల హైటెక్ బోధనలకు అంకురార్పన చేయాల్సిన సమయం వచ్చింది. ఆర్ట్స్, కామర్స్, సైన్స్, బిటెక్, యంబిబియస్, లా వంటి కోర్సులలో ఒకే విభాగంలో విషయ పరిజ్ఞానం అందుతోంది. కాని ప్రస్తుత మార్కెట్ కొలువులకు కావలసిన కార్పొరేట్ నైపుణ్యాలను అందించగల పలు విభాగాల విద్య, అనగా ఇంటర్ డిసిప్లనరీ విద్య అవసరం అవుతున్నది. ఆసక్తిగల కోర్సులు, సబ్జెక్టులు ఎంపిక చేసుకునే ఫ్లెగ్జిబులిటీ ఇవ్వగల విధానం రానుండటం హర్షదాయకం. హిస్టరీతో మ్యాథెమాటిక్స్, సైన్స్ విద్యార్థులు ఎకనమిక్స్, బి కాం వారు బోటనీ లాంటి కాంబినేషన్స్ కూడిన డిగ్రీ కోర్సులను చదవవచ్చు. నచ్చిన చదువులను పూర్తి చేసి, మెచ్చిన కొలువులు పొందగలిగే చక్కటి నూతన విద్యావిధానం ప్రవేశ పెట్టడం సంతోషదాయకమని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. నూతన విద్యావిధానాన్ని కొన్ని విద్యార్థి మరియు ఉపాధ్యాయ సంఘాలు, వామపక్ష రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తూ, దీని ద్వారా ప్రైవేట్‌కు పెద్దపీట వేస్తూ, విద్య వ్యాపారం కానుందని విమర్శిస్తున్నారు.

ప్రస్తుత విశ్వవిద్యాలయ కోర్సులు, బోధనా విధానం నేటి అవసరాలకు దూరంగా ఉందని అందరూ ఏకీభవిస్తున్నారు. ప్రస్తుత విద్యావిధానంతో ఉద్యోగ సాధన కష్టమవుతుందని గమనించిన తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ 2020-21 విద్యా సంవత్సరం నుండే పలు వినూత్న కోర్సులకు శ్రీకారం చుడుతున్నది. బీయస్సి డాటా సైన్స్, బికాం బిజినెస్ అనలిటిక్స్, బీఏ మ్యాథ్స్, బీకాం టాక్సేషన్, బీకాం ఫారిన్ ట్రేడ్, బీఏ ఆఫీస్ మేనేజ్‌మెంట్, బీయస్‌సి (బయాలజీ) డైరీ సైన్స్, అగ్రికల్చర్ క్రాప్ ప్రొడక్షన్, సెరికల్చర్, ఫిషరీస్ లాంటి జాబ్ ఓరియంటెడ్ కోర్సులను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశ పెడుతున్నారని వింటున్నాం. సాంప్రదాయ పిజీ, యంఫిల్, పిహెచ్‌డీ పట్టాలు చేత పట్టుకొన్న యువతకు ఎలాంటి ఉద్యోగాలు దొరకని విషయం మనందరికి తెలుసు. చదువులతో కొలువుకు సంబంధం లేని విద్యతో యువశక్తి నిర్వీర్యం అవుతూ, యువత నిరాశానిస్పృహలతో జాతి వ్యతిరేకశక్తులుగా మారే ప్రమాదం కూడా లేక పోలేదు.

నూతన 5+3+3+4 విద్యావిధానంలో ప్రీస్కూల్ నుండి 2వ తరగతి వరకు ఐదేళ్లు (3-8 ఏళ్లు) 'ఫౌండేషన్ స్కూల్', 3-5వ తరగతి మూడేళ్లు (8-11 ఏళ్లు) 'ప్రిపరేటరీ స్కూల్', 6-8వ తరగతి మూడేళ్లు (11-14 ఏళ్లు) 'మిడిల్ స్కూల్' మరియు 9-12వ తరగతి నాలుగేళ్లు (14-18 ఏళ్లు) 'సెకండరీ స్కూల్' విద్య రానున్నది. 11,12వ తరగతులలో సైన్స్, ఆర్ట్స్ మరియు కామర్స్ లలోని ఏ సబ్జెక్టులనైనా ఎంపిక చేసుకునే వెసులుబాటు, 'ఫ్లెగ్జిబులిటీ' కల్పించారు. వీటితో పాటుగా ఇష్టమైన ఫైన్ ఆర్ట్స్ రంగంలో కూడా ప్రవేశించవచ్చు. పరీక్షల విధానంలో మౌళిక అంశాలలో విద్యార్థి చురుకుదనాన్ని చూడనున్నారు. 12వ తరగతి తరువాత 4 సంవత్సరాల డిగ్రీ కోర్సు ఉంటుంది. డిగ్రీ మె?దటి సంవత్సరం తరువాత మానేసే వారికి సర్టిఫికెట్ ఇస్తారు. రెండవ సంవత్సరంతో మానేసే వారికి డిప్లమా, మూడేళ్ల తరువాత డిగ్రీ మరియు నాలుగేళ్లు పూర్తి చేసిన వారికి అండర్ గ్రాడ్యుయేట్ పట్టా ఇవ్వనున్నారు. తదనంతరం యుజి పట్టాతో పిహెడీ వరకు తమ విద్యను కొనసాగించ వచ్చు. యంఫిల్ డిగ్రీని తొలగించడం జరిగింది. నాలుగేళ్ల యుజీ పట్టాతో మంచి ఉద్యోగం లేదా ఉపాధి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కెమిస్ట్రీతో మ్యూజిక్, ఫిజిక్స్ వారు పొలిటికల్ సైన్స్, మ్యాథ్స్ తో రాజనీతి శాస్త్రం లాంటి కాంబినేషన్లు చదవవచ్చు. దేశవ్యాప్తంగా ఉన్న 900లకు పైగా విశ్వవిద్యాలయాలలో పరిశోధనల నాణ్యత పెంచేందుకు 'నేషనల్ రీసర్చ్ ఫౌండేషన్' ప్రతిపాదించబడింది. యూనివర్సిటీ పట్టా చేత పట్టుకొని ఉద్యోగ సాధన నైపుణ్యా కోసం అమీర్‌పేట సెంటర్ల వెంట పడకుండా, విద్యతో పాటే నైపుణ్యాలు అభివృద్ధి అయ్యేలా 6వ తరగతి నుండే 'ప్రాక్టికల్స్' మరియు 'ఇంటర్న్ షిప్'లు ఉండనున్నాయి. కార్పొరేట్ క్యాంపస్ అనుసంధానంతో నూతన విద్యా విధానం అమలు చేయబడి భారత యువశక్తి అంతా నైపుణ్యనిధిగా ఎదిగి, ప్రపంచంలోనే అగ్రదేశాల సరసన ఇండియా నిలుస్తుందని మనస్ఫూర్తిగా ఆశిద్దాం.

- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

టిఆర్ కే ట్రస్ట్ డైరెక్టర్ కి రాఖీ కట్టిన మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి

వేములవాడ, ఆగష్టు 3 (నేటినిజం ప్రతినిధి):రాఖీ పండుగ సందర్భంగా సోమవారం టిఆర్ కె? ట్రస్ట్ డైరెక్టర్ మె?ట్టల మహేష్ కు ఆయన సోదరి వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాఖీ కట్టారు .ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ వేములవాడ ప్రజలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు .రాకీ పండుగ అంటేఅక్కా ,తమ్ముడు, అన్నా, చెల్లెలఅనుబంధమే రక్షా బంధన్ అని ఆమె అన్నారు .

అయోధ్య భూమిపూజకు.. వారణాసి నుంచి వెండి ఆకులు

లక్నో, ఆగష్టు 3: అయోధ్యలో భవ్య రామమందిరం నిర్మాణం కోసం ఈ నెల 5న జరుగనున్న భూమి పూజకు వెండి ఆకులను వినియోగించనున్నారు. వారణాసిలోని కాశీ చౌరాసియా సంఘానికి చెందిన వారు వెండితో ప్రత్యేకంగా ఐదు ఆకులను తయారు చేయించారు. ఆ సంఘం అధ్యక్షుడు నాగేశ్వర్ చౌరాసియా వీటిని వేద పండితులకు అందజేయగా వారు అయోధ్యకు బయలుదేరారు. బంగారం, వెండితో చేసిన ఆకులు, పుష్పాలు పూజలో వినియోగించడం హిందూ సంప్రదాయమని ఆయన చెప్పారు.

మద్యం దుకాణాలపై ఆంక్షలు ఎత్తివేత

హైదరాబాద్,ఆ గష్టు 3: లాక్‌డౌన్ నేపథ్యంలో మద్యం దుకాణాలపై విధించిన ఆంక్షలను ప్రభుత్వం పూర్తిగా ఎత్తివేసింది. జీహెచ్ఎంసీ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు మద్యం విక్రయాలు జరపవచ్చు. మద్యం దుకాణాలపై ఆంక్షలు ఎత్తివేస్తూ రాష్ట్ర ఆబ్కారీ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

కరోనా లాక్‌డౌన్ నిబంధనల ప్రకారం రాష్ట్రంలో మే 6వ తేదీ నుంచి మద్యం అమ్మకాలు ప్రారంభమైన విషయం విదితమే. లాక్‌డౌన్ నిబంధనల ప్రకారం.. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మద్యం షాపులకు అనుమతి ఉన్న విషయం తెలిసిందే. మద్యం అమ్మకాల వేళల్లో రాష్ట్ర ప్రభుత్వం స్వల్ప మార్పులు చేస్తూ జూన్ 1న ఉత్తర్వులు జారీ చేసింది. ఆ రోజు నుంచి రాత్రి 8 గంటల వరకు మద్యం షాపులను తెరిచేందుకు అనుమతిచ్చింది. సరిగ్గా నెల రోజుల తర్వాత జులై 2న మరోసారి ఆబ్కారీ శాఖ ఉత్తర్వులు జారీ చేస్తూ.. రాత్రి 9:30 గంటల వరకు మద్యం షాపులను తెరిచేందుకు అనుమతిచ్చింది. మొత్తంగా నేటి నుంచి మద్యం దుకాణాలపై ఉన్న ఆంక్షలను ప్రభుత్వం పూర్తిగా ఎత్తివేసింది.

కరోనాను జయించిన ఎస్ఐ..విధుల్లో చేరిక

మహబూబాబాద్, ఆగష్టు 3: కరోనాకు మనో ధైర్యమే మందు అని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి అన్నారు. కొంత కాలంగా కరోనా పాజిటివ్ వచ్చి ఐసోలాషన్ లో ఉన్న గూడూరు ఎస్ఐ యాసీన్ కోలుకొని నెగిటివ్ రిపోర్ట్ రాగానే ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కోటిరెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గూడూరు పోలీస్ స్టేషన్ లో నలుగురికి కరోనా పాజిటివ్ గా నిర్ధారణ అయింది. వారు ఐసోలాషన్ లో వైద్యం పొంది ఆరోగ్యవంతులుగా మారి, తిరిగి విధులలో చేరడం ఎంతో సంతోషగా ఉందన్నారు.

ఎస్ఐ యాసీన్ మాట్లాడుతూ..ఎస్పీ నిరంతరం పరిశీలిస్తూ ఎప్పటికపుడు ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని తమలో మనోధైర్యాన్ని నింపారు. కావాల్సిన అన్ని వసతులు ఏర్పాట్లు చేయించి ఆరోగ్యాధికారులతో మాట్లాడి చాలా శ్రద్ధ చూపించారని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు.

విశాఖ ఏజెన్సీలో మందుపాతర పేలి ఇద్దరు మృతి

అమరావతి, ఆగష్టు 3: విశాఖ ఏజెన్సీలో మందుపాతర పేలి ఇద్దరు గిరిజనులు మృతి చెందారు. పెదబయలు మండలం కొండ్రు సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసు బలగాలే లక్ష్యంగా మావోయిస్టులు మందుపాతర అమర్చినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు.. ఇద్దరి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మృతులను మొండిపల్లి మోహన్‌రావు(26), మొండిపల్లి అజయ్‌కుమార్(20)గా పోలీసులు గుర్తించారు. మృతుల స్వస్థలం పెదబయలు మండలం చింతలవీధి గ్రామం. పశువులు కనిపించడం లేదంటూ అటవీ ప్రాంతం వైపు ఈ ఇద్దరు వెళ్లారు. ఈ క్రమంలో మందుపాతరపై వారు కాలు మోపడంతో అది పేలిపోయింది. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

జిమ్‌లు , యోగా సెంటర్లకు మార్గదర్శకాలు విడుదల చేసిన కేంద్రం

ఢిల్లీ, ఆగష్టు 3: అన్‌లాక్ 3.0 మార్గదర్శకాలను కేంద్ర హోం శాఖ జారీ చేసింది. అందులో భాగంగా ఆగస్టు 5 నుంచి జిమ్‌లు, యోగా కేంద్రాలు తెరుచుకోనున్నాయి. తాజాగా వీటి నిర్వహణపై అనుసరించాల్సిన విధి విధానాలకు సబంధించిన మార్గదర్శకాలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. కంటెయిన్‌మెంట్ ప్రాంతాల్లో ఉన్న జిమ్‌లు, యోగా కేంద్రాలు తెరిచేందుకు అనుమతి లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన విధి విధానాలు జిమ్‌లు, యోగా కేంద్రాలు తప్పనిసరిగా పాటించాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఉత్తర్వుల్లో పేర్కొన్నది. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా 6 అడుగుల దూరం పాటించాలి. ఫేస్ గార్డ్స్,మాస్క్‌లు తప్పనిసరిగా ధరించాలి.

యోగా, లేదా వ్యాయామం వంటివి చేసేప్పుడు మాత్రం ఫేస్ గార్డ్ ధరించేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. వ్యాయామం చేసే సమయంలో ఎన్-95 మాస్క్‌లు ధరించకపోవడం మేలని సూచించారు. యోగా శిక్షణలో పాల్గొనే వారి సంఖ్య ఆధారంగా, శిక్షణ తరగతులు షెడ్యూల్ చేసుకోవాల్సి ఉంటుంది. అంతేకాకుండా ప్రతి శిక్షణ తరగతి మధ్య 15 నుంచి 30 నిమిషాల వ్యవధి ఉండాలి. 65 ఏండ్ల వారు, అనారోగ్య సమస్యలున్నవారు, గర్భిణీ స్త్రీలు, పదేండ్ల వయస్సు లోపు పిల్లలను జిమ్, యోగా కేంద్రాల్లోకి అనుమతించకూడదు. ఈ మేరకు సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని వెల్లడించారు.

ఎయిర్‌కండిషన్డ్ ఉష్ణోగ్రతలు 24 నుంచి 30 డిగ్రీ సెంటిగ్రేడ్ మధ్య ఉంచడంతో పాటు, ప్రవేశ, నిష్క్రమణలకు రెండు దార్లు ఉపయోగించడం మేలని పేర్కొన్నారు. ప్రతి రోజు తప్పని సరిగా డిస్‌ఇన్ఫెక్షన్ స్ప్రే చేయించాల్సి ఉంటుంది. సబ్బుతో చేతులు కడుక్కోవడం, ఆల్కహాల్ ఆధారిత శానిటైజర్‌తో చేతులు శుభ్రపరచుకోవడం వంటివి తరచుగా చేస్తుండాలి. అలానే దగ్గు, జలుబు వంటి వచ్చినప్పుడు టిష్యూ, చేతి రుమాలుతో, మోచేతిని అడ్డుగా పెట్టుకోవాలి, ఉమ్మటం వంటివి చేయకూడదు.

కర్ణాటక సీఎంవోలో ఆరుగురికి కరోనా పాజిటివ్

బెంగళూరు, ఆగష్టు 3 : కర్ణాటక ముఖ్యమంత్రి యెడియూరప్పకు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయిన విషయం తెలిసిందే. తాజాగా సీఎం కార్యాలయంలోని ఆరుగురు సిబ్బందికి కరోనా సోకింది. దీంతో ఆరుగురు ఉద్యోగులు కరోనా ఆస్పత్రిలో చేరారు. సీఎంకు, ఉద్యోగులకు కరోనా నిర్ధారణ అయిన తర్వాత కార్యాలయాన్ని, ఇంటిని శానిటైజ్ చేశారు. కరోనా పాజిటివ్ వచ్చిన ఉద్యోగులు.. తమను కలిసిన వారంతా హోం ఐసోలేషన్‌లో ఉండాలని విజ్ఞప్తి చేశారు.

కర్ణాటక సీఎం యెడియూరప్పతో పాటు ఆయన కుమార్తె పద్మావతికి కూడా కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో తండ్రికుమార్తెలిద్దరూ బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. యెడియూరప్ప కరోనా నుంచి త్వరగా కోలుకోవాలని పార్టీ నాయకులు, సహచరులు ప్రార్థిస్తున్నారు.

రాగల మూడు రోజుల్లో భారీ వర్షాలు!

హైదరాబాద్, ఆగష్టు 3 : ఈశాన్య బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. 3.1 నుంచి 4.5 కిలోమీటర్ల ఎత్తున ఉపరితల ఆవర్తనం కొనసాగుతున్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఉత్తర బంగాళాఖాతంలో మంగళవారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఇవాళ, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాగల మూడు రోజుల్లో ఒకట్రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

మెరుగుపడిన సుజుకి మోటార్ సైకిల్ విక్రయాలు

న్యూఢిల్లీ, ఆగష్టు, 3: గడచిన జులైనెలలో మారుతి సుజుకి కార్పొరేషన్ అనుబంధ సుజుకి మోటార్ సైకిల్ ఇండియా అమ్మకాలను పెంచుకుంది. నెల రోజుల వ్యవధిలో అమ్మకాలు 37 శాతం పెరిగాయని ప్రకటించింది. గత సంవత్సరంతో పోలిస్తే, ఏప్రిల్ తరువాతకరోనా కారణంగా అమ్మకాలు తగ్గినా, జులై మాసంతో పెరిగాయని, మొత్తం 31,421 యూనిట్లను విక్రయించామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కోయిచిరో హిరావో తాము విడుదల చేసిన వెల్లడించారు. దశలవారీగా అన్ లాక్ ప్రక్రియ కొనసాగుతున్న వేళ, సంస్థ అమ్మకాలు క్రమంగా పెరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం దేశంలోని అన్ని సుజుకి డీలర్ షిప్ కేంద్రాలు తమ సేవలను అందిస్తున్నాయని వెల్లడించారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.